# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 12
సంపుటి: 2 సంచిక: 275 | ఆగస్టు 10, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# ఒకే ఇంటిలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు



## డ్యూటీ మాత్రం కొడుకు టిపిఓ డాక్యుమెంట్స్ చూస్తాడు

- అయ్య బడిపంతులు... భూ భకాసురునిగా మార్పు?
- ఆవిడ ప్రతిరోజు హాజరే.. కానీ డ్యూటీకి డుమ్మా ...
- కామారెడ్డి పట్టణంలో నకిలీ పత్రాలతో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు
- కబ్జారాయుళ్ల తెగింపు, పట్టించుకోని అధికారులు
- నష్టపోతున్న ప్రభుత్వ ఆస్తులు
- నకిలీ డాక్యుమెంట్లు తయారీ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ రిపోర్టర్ :కామారెడ్డి పట్టణం అశోక్ నగర్ కాలనీలోని హనుమాన్ టెంపుల్ పక్కన ఉన్నటువంటి ఓపెన్ స్థలాన్ని కబ్జా చేసిన వైనం కథలు కథలుగా వినబడుతుంది. లేఅవుట్ నెంబర్ 28/82 సుమారు 5000 గజాలు గల స్థలానికి సంబంధించిన ఓపెన్ ప్లాట్ మాయం చేసిన అయ్యా, కొడుకులు. అయ్య టీచర్, కొడుకు టిపిఓ. ఆమె కూడా టీచరే. అంతా ప్రభుత్వ ఉద్యోగులే . కానీ ప్రభుత్వాన్ని ముంచుతారు .ఈ విషయమై ఆ టీచర్లను వివరణ కోరగా మాకు సంబంధించిన ఆస్తులు, పత్రాలు మా కొడుకు టిపిఓ చూస్తాడని చెప్తారు. అంతేగాక నా ఆస్తులకు సంబంధించి కామారెడ్డి ప్రధాన పార్టీకి సంబంధించినటువంటి నాయకుడు చూస్తాడు అని ఆయన అహంకారాన్ని వెళ్లగక్కుతాడు. కామారెడ్డి పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ లతో కుమ్మక్కయ్యి 1982 నుండి నేటి వరకు సబ్ రిజిస్ట్రార్ ల అవినీతికి హద్దు అదుపు లేకుండా పోయింది. అయితే ఈ కుటుంబానికి సంబంధించిన ఆస్తులను కాపాడుకోవడానికి గత ప్రభుత్వంలోని ప్రధాన నాయకుడు వీరికి అండగా ఉన్నాడని బహిరంగంగానే కామారెడ్డిలో చర్చ జరుగుతుంది. ఇదే కాకుండా కామారెడ్డి పట్టణంలో నేషనల్ హైవే, చిన్న మల్లారెడ్డి సమీపంలో ఉన్నటువంటి లేఔట్లలో కూడా శిఖం భూమిని సర్కారు బడి పంతులు మింగారనుటలో అతిశయోక్తి లేదు. బడిపంతులు సమాజానికి మంచి నేర్పాలి కానీ తానే అవినీతి భూ తిమింగలంగా మారడం కామారెడ్డిలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఉన్నటువంటి అధికారులు పలుమార్లు ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నటువంటి సర్కారు బడిపంతులను సస్పెండ్ చేసిన తను మాత్రం నిమ్మకు నీరెత్తన్నట్టుగా వెంచర్ల మీద వెంచర్లతో అక్రమ భూ బకాసురునిలా మారాడు. బడిపంతులు పక్కా ప్లాన్ తో ముందుకెళుతూ భూములను మాయం చేస్తూ భూ కబ్జాదారునిగా తయారయ్యారు. ఖాళీగా స్థలం కనిపిస్తే కబ్జా చేయడమే అతని పని. అటువైపు ఎవరు వచ్చినా ఏ విలేఖరి వచ్చినా వారి అడ్వకేట్ లకు చెప్పి వచ్చిన వారిపై, అడిగిన వారిపై పరువు నష్టం దావా వేస్తాం అని బెదిరిస్తూ కబ్జాలు కొనసాగిస్తున్నారు బడిపంతులు. ఈ బడిపంతులు తనను కాపాడుకోవడానికి ఓ బడా నాయకుని పేరు ఎప్పటికీ చెబుతుండడం పరిపాటి. అంతేగాక ఆ బడా నాయకుడు కూడా ఓ బిల్డింగ్ లో పార్ట్నర్ గా ఉన్నాడని చెప్పడం గమనార్హం. ఇలాంటి భూ భకాసుర బడిపంతులను ఆ బడా నాయకుడు చేరదీయడంతో ఇంకా హద్దు అదుపు లేకుండా పోయిందని కామారెడ్డి పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా చెరువు శిఖం భూమినే మింగేశాడు అని ఆరోపణలు ఉన్నాయి. పలుమార్లు ఈ సర్వే నంబర్ 28/82 పై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా మా హయంలో మాత్రం ఏమీ కాలేదని, గతంలో ఉన్నటువంటి అధికారుల హయాంలో కబ్జాకు గురి అయిందని చెప్పడం గమనార్హం. దీనికి తోడు ఎవరైనా విలేఖరులు వెళ్లి సమాచార హక్కు చట్టం ప్రకారంగా ఈ సర్వే నంబర్ కు లేఔట్లకు సంబంధించిన సమాచారం ఇవ్వమని అడిగితే వారిపై పోలీసు కేసులు కూడా పెట్టడానికి మున్సిపల్ అధికారులే వెనుకంజ వేయడం లేదు. కామారెడ్డి భూ కబ్జా దారుల ఆగడాలకు ఇక వందశాతం అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందిస్తారా లేదా రెండవ కథనంలో వేచి చూద్దాం.

# ఇంట్లో గుట్టలుగా నోట్ల కట్టలు..

- కిలోల కొద్దీ బంగారం..
- కళ్లు బైర్లు కమ్మేలా రెవెన్యూ అధికారి భాగోతం



# ప్రభుత్వం కట్టుబడి ఉంది

## పాతబస్తీలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సెట్విన్ చైర్మన్‌గా గిరిధర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, దామోదర్ రాజా నర్సింహా..
- స్కిల్ డెవలప్‌మెంట్‌ను పెంచడానికి ప్రభుత్వ కృషి. ఉత్తమ్



హైదరాబాద్, ఆగస్టు 9: హైదరాబాద్‌లోని పాతబస్తీ అభివృద్ధికి ఒక ముఖ్యమైన చర్యగా, ఉపాధి ప్రమోషన్ & సొసైటీని పునరుద్ధరించడం ద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. జంట నగరాలు ( SETWIN ) మరియు ఇతర సంస్థలలో శిక్షణ సెట్విన్ చైర్మన్‌గా ఎన్ గిరిధర్ రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహతో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ పాతబస్తీని అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారుస్తామన్న హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పాతబస్తీలో మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( QQSUDA )ని మార్చడంతోపాటు, సెట్విన్ మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణను పునరుద్ధరించడం, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల

తరువాయి భాగం 12 లో



# తెలంగాణ..

# ఫ్యూచర్ స్టేట్?

- మన లక్ష్యం సూచించే కొత్త నినాదం
- ట్యాగ్ లైన్ ఖరారు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- కాలిఫోర్నియాలో ఏఐ యూనికార్న్ కంపెనీ ప్రముఖులతో సమావేశం

12 లో

హైదరాబాద్ :

ఇకపై మన తెలంగాణ రాష్ట్రాన్ని.. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం "ది ఫ్యూచర్ స్టేట్"కు పర్యాయపదంగా నిలుస్తుందని సీఎం ప్రకటించారు.

# జర్నలిజం &మాస్ కమ్యూనికేషన్ విభాగం

- ఉస్మానియా యూనివర్సిటీ
- 'ఎ.ఐ. టెక్నాలజీ సాధ్యమైన ప్రతి డొమైన్‌కు వ్యాపిస్తుంది'



హైదరాబాద్ :భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నమూనాలు సాధ్యమయ్యే ప్రతి డొమైన్‌కు విస్తరిస్తాయని,హా వ్యక్తిగతీకరించిన మెడిసిన్, ప్రెసిషన్ సర్జరీ మరియు కస్టమ్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి అనేక అప్లికేషన్లుహా రానున్నాయని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణుడుహాతెలిపారు. శుక్రవారం జర్నలిజం %ఢ% మాస్ కమ్యూనికేషన్ విభాగంలో జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూహాఒకప్పుడు అసాధ్యమని భావించిన విషయాలు ఇప్పుడు సర్వసాధారణంగా మారాయని వివరించారు."ఎ.ఐ. మానవ మెదడును అనుకరిస్తోంది. మానవులు ఆలోచించడానికి, విశ్లేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ప్రక్రియను ఉపయోగించడం ద్వారా ఇది పనిచేస్తుంది" అని డాక్టర్ హమీద్హా వివరించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలం, ఇంగ్లీష్ %ఢ% ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ మరియు భవన్స్హా వివేకానంద కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ %ఢ% సైన్స్ నుండి 100 మంది జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 1956 నుంచి పరిశోధనలు జరుగుతున్నాయని, కానీ ఇటీవలి కాలంలో ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని డాక్టర్ హమీద్ వివరించారు. త్వరలో ఈహాసాంకేతికతహాఉద్యోగుల నుంచి పని లాక్కుంటుందని,హాఅనేక ప్రస్తుత ఉద్యోగాలు భవిష్యత్తులో ఉండబోవని ఆయన నొక్కి చెప్పారు. భావోద్వేగాలు (ఎమోషన్స్)హాకూడా ఏ. ఐ. కూడా సాధ్యం కానున్నాయనిహా చెప్పారు.హాదీనికి ప్రతిస్పందనగా విద్యార్థులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. మానవుల యొక్క ఇంద్రియ అవగాహన, భావోద్వేగాలు %ూ.×% ద్వారా ప్రతిరూపం అయ్యే అవకాశం లేదని, ఒకవేళ అది ఉన్నప్పటికీ, అది ప్రతికూలంగా ఉంటుందనిహాచెప్పారు.హాడా. హమీద్ ఏ. ఐ. నమూనాలకు శిక్షణ ఇవ్వడంపైహాపలు విషయాలు వివరించారు. పిల్లలకు విషయాలనుహా బోధించే విధానంతో ప్రారంభించి, ఉన్నత ఆర్డర్ ప్రిడిక్షన్ విధానాలకు వెళ్లడం గురించి చెప్పారు.కార్యక్రమంలో జర్నలిజంహావిభాగాధిపతి డాక్టర్ టి.సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లుహా డాక్టర్ బి. రామకృష్ణ, డాక్టర్ కె. రామస్వామి, శివ త్రిశూల్, హెచ్ కె. అమృత పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో రీసెర్చ్ సెంటర్



అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్‌జెన్ తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించనుంది. హైదరాబాద్ లో కొత్తగా రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగం ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. హైటెక్ సిటీలో ఆరు అంతస్తుల భవనంలో ఈ సెంటర్ ఉంటుంది. దాదాపు 3 వేల మందికి ఇక్కడ ఉద్యోగాలు లభిస్తాయి. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచే కంపెనీ తమ కార్యకలాపాలు ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో కంపెనీ ఎండీ డాక్టర్ డేవిడ్ రీస్, నేషనల్ ఎక్స్క్యూటివ్ మిస్టర్ సోమ్ చటోపాధ్యాయతో సమావేశమయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో పేరొందిన బయోటెక్ సంస్థ హైదరాబాద్‌ను తమ కంపెనీ అభివృద్ధి కేంద్రంగా ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమని అన్నారు. బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయి సాంకేతికతతో రోగులకు సేవ చేయాలని కంపెనీ ఎంచుకున్న లక్ష్యం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. 40 సంవత్సరాలుగా తమ కంపెనీ బయో టెక్నాలజీ రంగంలో అగ్రగామి సంస్థగా గుర్తింపు సాధించిందని కంపెనీ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు. డేటా సైన్స్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కలయికతో కొత్త ఆవిష్కరణలతో మరింత సేవలను అందించేందుకు ఈ సెంటర్ ఏర్పాటు అద్భుతమైన మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ లో తమ కంపెనీ విస్తరణకు సోమ్ చటోపాధ్యాయను నేషనల్ ఎక్స్క్యూటివ్ గా నియమించినట్లు చెప్పారు.

పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఆమ్‌జెన్ ఇండియా హైదరాబాద్ ను కేంద్రంగా ఎంచుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ నిర్ణయం తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ పర్యావరణ వ్యవస్థను చాటిచెపుతుందన్నారు. కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆమ్ జెన్ కంపెనీ ప్రపంచంలో వంద దేశాల్లో విస్తరించి ఉంది. దాదాపు 27 వేల మంది ఉద్యోగులున్నారు.

# మహదేవ స్వామి ఆలయంలో జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,09 : నాగుల పంచమి పర్వదినం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని మహదేవ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణము, శీలం విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవిత, సీనియర్ నాయకులు ఆడెపు మధు, అంజిరెడ్డి, అజయ్ విజయ్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పచ్చ దనం తో ఎంతో మేలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09: స్వచ్ఛ దనం, పచ్చ దనంతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అందరు ఇందులో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి లు అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యుత్ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో శానిటేషన్ చేశారు. అదేవిదంగా గుంటూరుపల్లి రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పశ్చిమడ్ల సతీష్, తుమ్మ లీలా సంజీవులు, ఆడెపు నరేందర్, మేనేజర్ ప్రభాకర్, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# వయనాడ్ భాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09: కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతం భారీ వర్షాలకు అతలాకుతలం అయిందని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో రెండవ రోజు వయనాడ్ మృతుల కుటుంబాల సహాయార్థం షాప్ లలో తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కొండచరియలు విరిగిపడి, భారీ వర్షాల కారణంగా ఎంతో మంది మృతి చెందారని, ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. దేశ ప్రజలు మంచి మనసుతో విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈరి భూమయ్య, నర్సింహాచారి, కనకయ్య,మమత, ముత్తిలింగం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు పెంచిన వ్యక్తి అరెస్టు సిర్గాపూర్



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 9 సిర్గాపూర్ మండలం లోని వాసర్ గ్రామం వద్ద చందర్ నాయక్ తండాకు చెందిన వ్యక్తి రాథోడ్ తుకారాం తండ్రి షామా నాయక్ , ఏజ్ :38 ఇతను తన వ్యవసాయ పత్తి చెను లో గుర్తు పట్టకుండా గంజాయి మొక్కలను పెంచుతున్నాడు అని తెలియడం తో ఎస్ ఐ మరియు సిబ్బంది వెళ్లి తనికి చేయగా 30 గంజాయి మొక్కలు దొరికినాయి. వెంటనే వాటిని సీజ్ చేసి తుకారాం నీ అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగింది. అట్టి భూమి పై మొత్తం రైతు బంధు,క్రాప్ లోన్ మరియు ఋణ మాఫీ,రైతు బీమా, మిగతా అన్ని పతకాలు కూడా నిలిపి వేయడం జరుగుతుంది. కావున ఎవరైనా ఎక్కడైనా ఒక్క మొక్క నైన పెంచినా వారిపై కేసు నమోదు జైల్ కు పంపించి అన్ని నిలిపి వేయడం జరుగుతుంది.

# నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 9: శ్రావణ శుక్రవారం నాగుల పంచమి కావడంతో బెజ్జంకి మండల వ్యాప్తంగా మహిళందరూ భక్తి, శ్రద్దలతో పుట్టలో పాలు పోసి పూలు, పండ్లు, పసుపు, కుంకుమలతో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జంకి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో నాగదేవత కు ప్రత్యేక పూజలు చేసిన పలువురు మహిళలు మాట్లాడుతూ, శ్రావణమాసం అంటేనే పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించడం అని, నాగుల పంచమి రోజు పుట్టకు పాలు పోయడం అనాదిగా వస్తున్న ఆచారమని, నాగదేవత ఆరాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, నాగ పంచమి రోజున నాగదేవతతో పాటు శివుడిని పూజించడం వల్ల కాలసర్ప దోషంతో సహా జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయని, ప్రతి సంవత్సరం పుట్టలో పాలు పోసి, పూజించడం జరుగుతుందని తెలిపారు.

# కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 9 : నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రోజు ఎంపీఓ గౌస్ మోహీనుద్దీన్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మౌలానా సార్ ,బి.సి తయారు , సిస్టర్ భూదేవి ఎం.పి. హెచ్.ఎ , సిస్టర్ పద్మ ఎం.పీ. హెచ్.ఏ ,పాఠశాల ప్రత్యేక అధికారి జి వినోద , పాఠశాల ఏ.ఎన్.ఎం. మమత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# బిబిపేట్ మండల్ లో నాగ పంచమి వేడుకలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9: బిబిపేట్ మండల్ లో నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున ఎల్లమ్మ టెంపుల్ వద్ద వచ్చి అమ్మవారికి ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండాలని, అమ్మవారిని దర్శనం చేసుకోవడం మరియు అమ్మవారి సేవలు మాకు ఉండాలని, భక్తులు పూజలు చేసి పక్కనే ఉన్న పుట్టలో పాలు పోసి అష్టారోగ్యలతో నిండు నూరేళ్లతో సుఖశాంతులతో ఉండాలని, బిబిపేట గ్రామాన్ని పాడిపంటలతో వర్షాలు పడి బిబిపేట మండలం బాగుండాలని మహిళలతో వచ్చి మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు తెలపడం జరిగింది.

# ఉచితంగా ఆవు పాలు పంపిణీ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9: నాగుల పంచమి పండగ సందర్భంగా భారత్ రోడ్ లోని బి డి ఎస్ ఎస్ చౌరస్తాలో ఉదయం 6 గంటల నుండి " 50 లీటర్ల ఆవుపాలు " 47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ అధ్వర్యంలో ఆవుపాలు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి ఆవుపాలు 47వ వార్డు మరియు భారత్ రోడ్ పరిసర ప్రాంత కుటుంబాల వారు వచ్చి ఆవుపాలు తీసుకెళ్లరు. మీ ప్రజా సేవకుడు గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ 47వ వార్డు కౌన్సిలర్

# దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణ లో రుణమాఫీ

## -రైతు అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 09: వచ్చే పంటలోపు గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా నీళ్ళు అందిస్తాం,రైతుల సంప్రదాయ పంటలు కాకుండా ఆర్థిక వృద్ధి ఉండే పంటలు ,వ్యవసాయాధారిత అనుబంధ రంగాల పై ఫోకస్ చేయాలి. మహిళలు స్త్రీ శక్తి పథకాలు ఉపయోగించుకొని మహిళా సాధికారత సాధించాలి. రైతులు పెట్టుబడులు తగ్గించి సంప్రదాయ పంటలు కాకుండా అధిక లాభాలు ఆర్జించే పంటల పై దృష్టి సారించాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు సూచించారు. వ్యవసాయాధారిత అనుబంధ పథకాల పై క్లస్టర్ ల వారీగా రైతువేదిక ల వద్ద గత మూడు రోజులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఈరోజు నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రం లోని రైతు వేదిక తో పాటు అదే మండలంలోని బస్వాపుర్ , చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి , మూది మాణిక్యం క్లస్టర్ లలో సమావేశాలు నిర్వహించారు. వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు లక్ష రూపాయలు , లక్ష 50 వేల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు. ఆగస్టు 15 నుండి 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందని పేర్కొన్నారు. రుణమాఫీ రాని వారు వ్యవసాయ అధికారులకు వివరాలు ఇవ్వాలనీ,ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ స్కీమ్స్ లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ రాని వారు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆఫిస్ లో వివరాలు ఇవ్వాలన్నారు. రైతులు సంప్రదాయంగా పండే వరి, మొక్కజొన్న, పత్తి కాకుండా రెట్టింపు ఆదాయం వచ్చే పంటలు వేయాలనీ వ్యవసాయ అనుబంధ రంగాలకు పాడి పరిశ్రమ , పశు సంపద పై దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల పై రైతులకు అవసరమైన అప్లికేషన్లు ,లోన్లు తమ కార్యాలయంలో ఉన్న వారు సహకరిస్తారన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకాలను ఉపయోగించుకొని మహిళా సాధికారత ఆర్థిక వృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఉపాధి హామీ లో పంట పొలాల చదును , రోడ్లు వేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయం అనగానే వరి,మొక్కజొన్న , పత్తి పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటల పై దృష్టి సారించాలనీ అధికారులు సూచించారు. అందులో భాగంగా ఆయిల్ ఫాం సాగు ,డ్రాగన్ పంట ,కూరగాయలు , మామిడి , దానిమ్మ , నిమ్మ , బత్తాయి , జామ, కొబ్బరి ,అరటి పంటల సాగు చేయవచ్చన్నారు. ఈ పండ్ల తోటల కోసం 40 శాతం సబ్సిడీ ఉంటుందని డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సి ,ఎస్టీ లకు 100 శాతం సబ్సిడీ అండగా ,బీసీ లకు 90 శాతం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఆయిల్ ఫాం సాగులో అంతర పంటల కోసం ఎకరాకు ప్రతి సంవత్సరానికి 4500 ప్రభుత్వం నుండి అందిస్తుందని.. ఈసాగు వల్ల మూడున్నర సంవత్సరాల పంట దిగుబడి ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ప్రతి ఎకరాకు 57మొక్కలు అవసరమవుతాయని పూర్తిగా ప్రభుత్వమే మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో అంతర్ పంటల సాగు కూడా చేయవచ్చని దీనికి చీడ పీడలు ఉండవని ,కోతుల బెడద ఉండదని అధికారులు వివరించారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకి ఎకరాకు 64 వేల సబ్సిడీ ఉంటుందని అధికారులు తెలిపారు. దీని వల్ల పంట రావడం ప్రారంభం అయితే అధిక ఆదాయం సాధించవచ్చన్నారు. మల్బరీ కి ప్రభుత్వం మంచి ప్రోత్సాహం అందిస్తుందని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని అధికారులు తెలిపారు. ఒకసారి పంట రావడం ప్రారంభమైతే సంవత్సరానికి 7 పంటలు వస్తాయని ఇప్పటికే పంట సాగు చేస్తున్న రైతులు తెలిపారు. దీనికి కోతులు ,అడవి పందుల బెడద ఉండదన్నారు. డైరీలో పి యం ఈ జి పి కింద లక్ష రూపాయల నుండి మొదలు 20 లక్షల వరకు యూనిట్స్ ఉంటాయని ఇందులో గేదెలు ,ఆవులు ఉంటాయని రైతులకు 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు కోళ్ళల్లో లేయర్లు , బాయిలర్లు ఏదైనా పెట్టుకోవచ్చన్నారు. దీనికి కూడా సబ్సిడీ వర్తిస్తుందన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 500 గొర్రెలు ,25 పొట్టేల్ల ఒక యూనిట్ గా కోటి రూపాయల వరకు ఉన్న దీనిలో 50 లక్షల వరకు సబ్సిడీ రాగ మిగిలిన దానిని బ్యాంకుల నుండి లోన్ ,కొంత మేర రైతు నుండి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విభాగంలో పందుల పెంపకం కూడా ముఖ్యమైనదని 60లక్షలు ఉన్న యూనిట్ లో 30లక్షల వరకు సబ్సిడీ ఉండగా మిగిలిన దానిలో బ్యాంక్ లోన్ , రైతు కొంత మేర చెల్లించాల్సి ఉంటుంది. పశువుల పాక కోసం 100 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సొసైటీ ల కింద ఉన్న చెరువుల్లో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లలు వేస్తుందని తెలిపారు. సొసైటీ సభ్యులకు 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. చేపల చెరువుల కోసం రెండున్నర ఎకరాల భూమి ఉంటే ప్రభుత్వం ఏడున్నర లక్షల వరకు సబ్సిడి ఇస్తుందన్నారు.. ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూములు లేవలింగ్ , బోర్లు ఎండిపోకుండా ఫాం పాండ్స్ నిర్మించుకోవచ్చన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మలేరియా , డెంగ్యూ కేసులు రాకుండా నిల్వ నీరు లేకుండా చూడడం తో పాటు ఫీవర్ సర్వే లాంటివి చేస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం లబ్దిదారుల కోసం ఇప్పటి వరకు వందకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. సమావేశంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్,ఆర్డీవో మహేష్ ,మండల స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో,ఎంపిడివో వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు, మండల వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -ఎనిమిదోవ వార్డులో ప్రజలకు మొక్కలు పంపిణీ

## - దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్



దుబ్బాక:ఆగస్టు09,(తెలంగాణ కెరటం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ని ధర్మాజీపేట 8 వార్డులో ప్రజలకు పూల మొక్కలను పంపిణీ చేశారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా దుబ్బాక మున్సిపాలిటీ ప్రాంతాలల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# సుంకేట్ గ్రామంలో పచ్చదనం పచ్చదనం నిర్వహించిన, కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 9 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో శుక్రవారం రోజున ప్రభుత్వ ఆదేశాల అనుసరించి సుంకేట్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ధనం పచ్చదనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సుంకేట్ గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించిన పిదప పారిశుధ్య కార్మికులకు శాలువలు కప్పి సత్కరించారు. అనంతరం సుంకేట్ శుక్రవారం దేవి రోడ్డుకు గల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించడం, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాని హాజరైన మండల ప్రత్యేక అధికారి సుంకేట్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ,గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహాయ సహకారాలు ప్రభుత్వ అధికారులకు అందించడం వల్ల ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంచేసుకోగలుగుతామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పచ్చదనంతో నింపుకొని మన సుంకేట్ గ్రామాన్ని స్వచ్ఛ ధనం పచ్చదనంతో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకేట్ గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీ దుర్గ. కారో బార్ రాజేందర్. కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తీగేల సంతోష్. ఎస్టి సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధీర్ నాయక్ , సాయిరాం, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుల ఎం.సీ. గంగాధర్, గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు, ఆశ వర్కర్లు,అంగన్వాడి టిచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చిన ఎన్నికలలో హామీ ని నిలబెట్టుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తెలంగాణ కెరటం కొత్తూరు ప్రతినిధి ఆగస్టు 09 కొత్తూరు మున్సిపాలిటీ లోని 6 వ వార్డులో గల్లీ గల్లీ కి రోడ్ వేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. 6 వ వార్డులో గత కొన్ని రోజులుగా రోడ్డు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ఎన్నికలలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిగా ఎన్నికలలో గెలుపొందిన తర్వాత సమస్యను తీరుస్తానని మాట ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం 8 నెలలోనే వార్డ్ లో ప్రతి గల్లీ లో సిసి రోడ్ వేయించారని కౌన్సిలర్ హేమ దేవేందర్ తెలిపారు. సీసీ రోడ్డు వేయించినందుకు కాలనీవాసులు స్థానిక కౌన్సిలర్ వీరమోని దేవేందర్ ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి/ ఆగస్టు 9 : పచ్చదనం పంపోందించాలి అంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో బాగ్యనగరం నందనవనం వరకు ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తద్వారా సీజనల్ వ్యాధులు రాకుండా హరికట్టొచ్చని అన్నారు. విద్యార్థులు మీ ఇంటి పరిసరాలతో పాటు చుట్టు ప్రక్కల వారి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర, కౌన్సిలర్లు సామల శ్రీలత బుచ్చిరెడ్డి, బద్దం మమత రాణి జగన్ మోహన్ రెడ్డి, ఆకిటి శైలజ బాల్ రెడ్డి, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మీ శేఖర్, బెజ్జంకి హరి ప్రసాద్ రావు, గొంగళ్ల మహష్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, మెట్టు బాల్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దానరి శంకర్, ఉప్పల్ రేంజ్ ఏఈ మహిపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాకులు అబ్బవతి నర్సింహా, మోటువల్లి శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరికాయల అమ్మకం వేలం ద్వారా 12,50,000 ఆదాయం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్ట 09: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద కొబ్బరికాయల అమ్మకానికి సంబంధించి శుక్రవారం వేలం పాట నిర్వహించగా 12,50,000 ఆదాయం సమకూరింది. కొమురవెల్లి కి చెందిన ఎ. రవీందర్ వేలం పాట పాడి హక్కు పొందారు. తలనీలాల వేలం పాట వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో ఈఓ బాలాజీ, ఏఈఓ శ్రీనివాస్, ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# గొడుగులు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



తెలంగాణ కెరటం, ఆగస్టు 09, మందమర్రి చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలంలో గల పంచాయతీలోని పొన్నారం గ్రామ పంచాయతీలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో, బిజెపి నాయకులు ధారా రవి, సాగర్ దంపతులు అందుగుల శ్రీనివాస్ యువసేన తరపున పాఠశాలలలోని విద్యార్థిని విద్యార్థులకు వర్షాకాలం నీ దృష్టిలో పెట్టుకొని గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులైనటువంటి సంజీవరావు ఆధ్వర్యంలో అధ్యక్షులు బీజేవైఎం యూత్ అధ్యక్షులు పెండ్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులచవితి నాడు వీర హనుమన్లు,నాగులమ్మని దర్శించుకున్న

## – కెసిఆర్ అన్న కొడుకు కల్వకుంట్ల రవీందర్ రావు



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 09 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన వీర హనుమాన్లు,నాగులమ్మలను శుక్రవారం రోజు నాగుల పంచమి పర్వదినాన నాగులమ్మను కెసిఆర్ అన్న కొడుకు కల్వకుంట్ల రవీందర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన వీర హనుమాన్లు,నాగులమ్మలను దర్శించుకోవడం వల్ల ఎంతో ఆనందంగా ఉందని,నాగులమ్మ ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్,ఆలయ పూజారి బీమరి మాధవి,నాయకులు గుర్రాల ఆంజనేయులు,కొండ బాలకృష్ణ,పొయిల శ్రీను,తోట ఆంజనేయులు,ఆలయ భక్తులు తదితరులు ఉన్నారు.

# శివాలయంలో ధార్మిక సమ్మేళనం.

## – పాల్గొన్న డాక్టర్ అనురాధ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల పల్కపల్లి గ్రామంలోని శివాలయంలో శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహ మంగళ శాసనములతో హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల దేవస్థానం వారి సహకారంతో ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సాధ్యమని సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధను ధార్మిక సమ్మేళనం నిర్వాహకులు ఆలయ ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ఇలాంటి ధార్మిక సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన భావం భక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,09 : యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, స్పోర్ట్స్ ఆథారిటి చైర్మెన్ శివసేన రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు జువ్వాడి కృష్ణా రావు ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణంలో అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ 64,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రిజ్వాన్ పాషా, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్, యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్, హరీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ భూకబ్జాలను అరికట్టాలి



దుబ్బాక:ఆగస్టు09,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని షాదీఖానా కు ఎదురుగా ఉన్న కల్వర్టును కాలువను ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున దుబ్బాక మున్సిపల్ అధికారులు బిల్ కలెక్టర్ అయిన మేఘమాలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి రోడ్డులో గల షాది ఖానాకు ఎదురుగా ఉన్న కల్వర్టు లో నుండి రామసముద్రంలోకి కాల్వ ద్వారా వర్షం నీరు వెళుతుందని తెలిపారు. ఆ యొక్క కల్వర్టును పూర్తిగా కబ్జా చేసి చుట్టూ ఫినిషింగ్ చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఇట్టి కల్వర్టును ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని అట్టి కబ్జాకు గురైన భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మున్సిపల్ పరిధిలోని ఇలాంటి ఆక్రమణకు గురవుతున్న భూములను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అధికారులను కోరారు. లేనియెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొంపల్లి భాస్కర్ , లక్ష్మీనర్సయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్ చోప్రా రాబోయే తరాలకు స్ఫూర్తి.

## – చోప్రాను చూసి దేశం గర్విస్తుంది.
## – భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలి.
## – మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9): పారిస్ వేదికగా జరుగుతున్న 33వ ఒలంపిక్స్ లో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో 89.45 మీటర్ల దూరం బల్లాన్ని విసిరి విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం యావత్తు దేశానికి గర్వకారణం అని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ (టోక్యో)2020,(ప్యారిస్)2024సంవత్సరాలలో వరుసగా రెండు ఒలంపిక్స్ లో బంగారు,కాంస్య పథకాలు సాధించిన నీరజ్ చోప్రా భవిష్యత్ భారత అథ్లెట్లకు ప్రేరణగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.. ఒలంపిక్ విజేత చోప్రాను ఆదర్శంగా తీసుకొని దేశ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఒలంపిక్స్ లో విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం పట్ల అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికురాలి కుటుంబానికి చైర్పర్సన్ భరోసా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9: కామారెడ్డి మున్సిపల్ కార్మికురాలు గంగని జ్యోతి తల్లి అయినా గంగని ఎల్లవ్వ మృతిచెందగా, ఈ మేరకు శుక్రవారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్మికురాలి కుటుంబానికి అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు. ఆమె వెంట కౌన్సిలర్లు, వార్డ్ కౌన్సిలర్ పిడుగు మమత, సాయిబాబా, పాత శివ, చాట్ల వంశీ,మాజీ కౌన్సిలర్ జూలూరు సుధాకర్, మున్సిపల్ సిబ్బంది, యూనియన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న తాశీల్దార్ శేఖర్ ఎంపిడీఓ రవీందర్ రెడ్డి



తెలంగాణ కెరటం ఆగస్టు 09 దర్మపురి నియ్గెజక వర్గ ప్రతినిది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా తీసుకుని చేపట్టుచున్న స్వచ్చదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 5వ రోజు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో జిపి స్పెషల్ ఆఫీసర్ స్తానిక తహాశీల్దార్ ఆర్. శేఖర్ మరియు ఎంపిడీఓ రవీందర్ రెడ్డి లా ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా తాశీల్దార్ శేఖర్ ఎంపిడీఓ రవీందర్ రెడ్డి లు మాట్లాడుతు ప్రతి ఇంట్లో 6 మొక్కలను విధిగా పెంచలన్నారు. ఈ కార్యక్రమంలో, ఎపీవో అనిల్, వెటర్నరి ఓ ఎస్ నాగరాజు పంచాయతీ కార్యదర్శి హాఫీజ్, వీవోఏలు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 09, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ఎండి ఖలీల్ కు సీఎం రిలీఫ్ ఫండ్ సీఎం సహాయనిధి నుండి 15500 రూపాయలు చెక్కు మంజూరు కావడంతో గురువారం రోజున ఖలీల్ కు చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ అందించారు. వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కల రాజు, ఓసి సెల్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కార్యదర్శి పత్తి శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు సంస్కృతి సంప్రదాయాలతో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలంలోని పెట్రల్ చేను చెంచు గ్రామంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు చెంచు సంస్కృతి సంప్రదాయాలతో,ఆట పాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెంచు వేదిక కన్వీనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ అడవి బిడ్డలైన ఆదివాసి చెంచులు ఎన్నో సంవత్సరాల నుండి అడవిని నమ్ముతూ వారి పూర్వీకులు జీవిస్తూ వచ్చారని నేడు మేము కూడా అడవిని నమ్ముతూ బ్రతుకుతున్నామని మాకున్న మానవ వనరులు,పర్యావరణం,జీవవైవిధ్యం, రాజ్యాంగం మాకు ఇచ్చిన హక్కులు, ఉపాధి,విద్య,ఆరోగ్యం,అడవి పై ఉన్న హక్కులు,అడవి హక్కుల చట్టం పి ఈ ఎస్ ఎ,5వ షెడ్యూల్డ్,1/70 చట్టాలు పూర్తి స్థాయిలో అడుగున పడేలా పాలించే ప్రభుత్వ నాయకులు చెంచుల సభలలో మాటలే తప్ప ఆచరణలో పెట్టడం లేదని. సభలో మాటలు కాకుండా ఆచరణలో పెట్టి కొంతైనా న్యాయం చేయగలరని మీడియా ద్వారా వాడుకోరారు ఈ కార్యక్రమంలోచెంచు వేదిక కన్వీనర్ చిగుర్ల. మల్లికార్జున్, మండ్లీ. పదర మండల కన్వీనర్ చిన్న అంజయ్య నాయకులు మండ్లీ . పెద్దయెల్లయ్య,నడిపయ్య,వీరయ్య,బయ్యమ్మ,మద్దిమడుగు నుండి అంజయ్య,పెద్ద గంగయ్య,మండ్లీ. పెద్దలు పాల్గొన్నారు.





# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం.

## – కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 5వ వార్డులో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం అచ్చంపేట మున్సిపాలిటీ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటిశ్రీనివాసులు,కమీషనర్ శ్యాంసుందర్ హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనువాసులు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వర్షా కాలంలో మన ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరు సమాజంలో ఒక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు,ప్లాస్టిక్ వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలలో ప్రథమ బహుమతి ఫైజా ఆరవ తరగతి,ద్వితీయ బహుమతి భాగ్యలక్ష్మి ఆరవ తరగతి,తృతీయ బహుమతి సింధు ఆరవ తరగతి బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గార్లపాటి శ్రీనువాసులు,కమిషనర్ శ్యాంసుందర్,పాఠశాల యాజమాన్యం కోట భాస్కర్,ఇందిరమ్మ,లావణ్య,గౌసియ,ఉదయ కుమారి,స్వప్న,సరిత,మాధవి,ప్రణీత మున్సిపల్ సిబ్బంది సాజీద్,ప్రేమ్, పార్వతి అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,09 : కోరుట్ల పట్టణ సుందరీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న జంక్షన్ లలో వివిధ విగ్రహాల ఏర్పాటు చేస్తున్న సందర్భంగా జాతీయ రహదారి, గాంధీ రోడ్ జంక్షన్ (కార్గిల్ చౌరస్తా)లో స్వతంత్ర ఉద్యమకారుడు, తెలంగాణ సాయుధ ఉద్యమ నాయకుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుట్ల పద్మశాలి యువత నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదే ప్రాంగణంలో ఓ వైపున ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని కూడలిలో ఏర్పాటు చేయడం వల్ల సముచిత గౌరవం ఇచ్చినట్టు అవుతుందని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న కూడలికి కార్గిల్ బాపూజీ చౌరస్తాగా నామకరణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువత నాయకులు జక్కుల ప్రవీణ్ కుమార్, చింతకింది ప్రేమ్, రుద్ర విగ్నేష్, బండి సురేష్, కంతం ఉదయ్, రుద్ర సురేష్, రాదం మహేందర్, గుద్దేటి రాజేందర్,చెన్న శ్రీనివాస్, కటుకం వినయ్, కంతం శ్రీనివాస్, గుండేటి సంజీవ్, కస్తూరి కళాదర్ , రుద్ర ప్రశాంత్, గౌనె ఆకాష్, మనిష్, గుండేటి సాయికుమార్, బాసని గణేష్, బండి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తున్న తెలంగాణా రైతు

## – బిజెపి రాష్ట్ర పిలుపులో భాగంగా పాపన్నపేటలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన పంజాబీ జయకుమార్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుతో పాపన్నపేట్ మండల్ లొ కిసాన్ మొర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల. సత్యనారాయణ ఏర్పాటు చేసిన కార్యక్రమములో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం. శ్రీనివాస్ , మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి పంజ విజయ్ కుమార్ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల, రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు. 2 లక్షల రుణ మాఫీ తక్షణమే అమలు చేయాలి. ప్రతి రైతు కి ,15 వేల రైతు భరోసా అందివ్వాలి. రాష్ట్రంలో ఫసల్ భీమా పంటకు వర్తింప చేయాలి. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సారథ్యంలో తెలంగాణా రైతుల సంక్షేమం కోసం, కట్టుబడి ఉ ందని విజయ్ కుమార్ గారు సమావేశంలో మాట్లాడడం జరిగిందిలి. అసెంబ్లీ కన్వీనర్ మధు, బోధన్ ప్రభారీ సీనియర్ నాయకులు నంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షుడు బీకొండ రాంలు, జిల్లా ఉపాధ్యక్షుడు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా నాగదేవత ఆలయంలో పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసిన



దుబ్బాక:ఆగస్టు09,(తెలంగాణ కెరటం) నాగుల పంచమి మొదటి శ్రావణ శుక్రవారం కావడంతో ఉదయం నుండి భక్తులు నాగదేవత ఆలయాలతో పాటు పుట్టలో పాలు పోస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. దీంతో ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లోని దుబ్బాక మండలంలో మొదటి శ్రావణ శుక్రవారం కావడం నాగుల పంచమి రావడంతో మహిళలు సంతోషంగా భావిస్తూ ఉదయాన్నే పుణ్య స్థానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పుట్టలో పాలు పోస్తూ నాగదేవత గుడిలో పూజలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాలు మరియు పుట్టలకు పాలు పోస్తూ మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక మున్సిపాల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నాగుల పంచమి సందర్భంగా నాగదేవతకు పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకుంటామంటున్నారు. నాగదేవత కోరిన కోర్కెలు తీర్చుతుంది అని అన్నారు. పాడి పంటలు పండి అందరూ పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.

# రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మొక్కలు నాటిన తాసిల్దార్ రజిని, ఆస్పత్రి సూపరిండెంట్ లింబాద్రి,



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: చెట్లు మానవ మనుగడకు దోహదపడతాయని రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి రామాయంపేట పట్టణంలోని సిహెచ్సి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నైనా నాటాలని ఆమె సూచించారు. మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి వద్ద పూల మొక్కలు, ఇతర చల్లగా నీడనిచ్చే మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ దేవేందర్, ఆస్పత్రి సూపర్డెంట్ లింబాద్రి, సిఎస్సి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తొనిగండ్ల అడవిలో మొక్కలు నాటిన ఉపాధి హామీ, అటవీ శాఖ అధికారులు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని తొనిగండ్ల అడవిలో శుక్రవారం వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం అధికారులు ప్రజలు కలిసి వివిధ రకాలైన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన రామాయంపేట మండల స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అందుకు లక్షల మొక్కలను నాటాలని ఆయన ప్రజలకు అధికారులకు సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమానికి రామాయంపేట ఎంపీడీవో సజీలుద్దీన్, ఏపీవో శంకర్, బీట్ ఆఫీసర్ రాణి, పంచాయతీ సెక్రటరీ మౌనిక, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, క్యా సి కృష్ణ, తొనిగండ్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధ రాములు, మాజీ సర్పంచులు మంజుల సిద్ధ రాములు, పిట్ల భూ లింగం, బాలకృష్ణయ్య, మన గారి సిద్ధ రాములు, ఆశా వర్కర్ పద్మ, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బోయిని యాదమ్మ, సి ఎ మౌనిక, గ్రామపంచాయతీ సిబ్బంది సిద్ధరాములు, స్వామి, డ్రైవర్ యాదగిరి, గ్రామ ఉపాదామి కూలీలు, ప్రజలు హాజరయ్యారు.

# శ్రీ బద్ది పోచమ్మ దేవాలయ నిర్మాణ భూమి పూజ



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 9 ముప్పారం శ్రీ ముఖ్యనాథస్వామి వారి పునః ప్రాణ ప్రతిష్ట తరువాత బయన్న బోడు మీద స్వయంభూగా వెలసిన ముప్పారం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మ వారి దేవాలయం నిర్మాణం కోసం గ్రామ ప్రజలు అందరు కలిసి శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర మాట్లాడుతూ... ఈ ఆలయం కొంకాల వెంకట సత్తెమ్మ – మోహన్ రెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి రెండవ కుమారుడు ఎన్నారై కొంకాల శ్రీధర్ రెడ్డి నిర్మాణం చేపట్టారు అని వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆలయ నిర్మాణం పూర్తి అవగానే వెంటనే బద్ది పోచమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ముప్పారం గ్రామం మరో వేములవాడగా అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాథస్వామి దేవస్థానం చైర్మన్ శివసాని ప్రవీణ్, మాజీ సర్పంచ్ లు గడ్డం రాజయ్య, గై కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ లు, పెద్ది శ్రీనివాస్, మేకల విజయ్ కుమార్, ఆలయ పూజారి సాయి కృష్ణ, కర్ర బుచ్చి రెడ్డి, కొంకాల యాదవ రెడ్డి, దారపు రాములు, కొరుకొప్పుల అనిల్, మారవేని యాదగిరి, కొన్నె రవీందర్ రెడ్డి, పేరం యాధగిరి, సులుగూరి కృష్ణంరాజు, చెల్లోజు నాగభూషణం, యాటల సారయ్య, గోనెల రాజు, వజ్ర రాజబాబు, నరెడ్ల రాజేష్, గూళ్ళ కొమురయ్య, గొల్లెన కిరణ్, ఏతిరాజుల వెంకటయ్య, వెంకటమల్లు, రాజ మౌళి,గడ్డం రాజయ్య, గై మొగిలి, మర్రిపెల్లి రమేశ్, గడ్డం కొమురయ్య, అలుగు సంపత్, మారవేని సునీత, గూళ్ల అనసూర్య, పేరం రాజమ్మ, మోటం రమేశ్, మోటం రాజమ్మ, పంబాల మల్లయ్య, దారపు చంద్రయ్య, వల్లేపు సారయ్య, కందుకూరి రాజు, సులుగూరి సారంగపాణి.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని రామాయంపేట అడవి శాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్ తెలిపారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో స్వచ్ఛదనం వచ్ఛదనం వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం.మండల కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ స్థానిక వివేకానంద విద్యాలయం విద్యార్థులతో ప్లే కాల్డు పట్టుకొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చట్టం సంరక్షించాలని రాబోవు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యాలయం ప్రిన్సిపల్ రామ్ కుమార్,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత అగర్వాల్, ఖాజాపూర్ సెక్షన్ ఆఫీసర్ కృష్ణ, బీట్ ఆఫీసర్లు లక్ష్మణ్, మధుబాల,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 78 స్వాతంత్ర దినోత్సవన్ని ఘనంగ నిర్వహించాలి.

**- ప్రభుత్వ పథకాలతో శకటాలు ఏర్పాటు చేయాలి.**

**- స్వాతంత్ర దినోత్సవం రోజు అధికారులందరూ హాజరుకావాలి.**

**- గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు జెండా ఆవిష్కరణ చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: ఆగస్టు15 రోజున స్వాతంత్ర దినోత్సవన్ని ఘనంగ నిర్వహించాలనీ సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగ నిర్వహించి ,దేశానికి సేవ చేసిన ప్రముఖులనుస్మరించుకోవలన్నరు. ఆగస్టు 15 రోజున ఉదయం 9 గం: కు జిల్లా కు వచ్చే అతిథులు జిల్లా పోలీసు కార్యాలయం లో జరుగు స్వాతంత్ర వేడుకల్లో 78 వ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీస్ గౌరవ వందనాన్నిస్వీకరించిన ,అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. అధికారులు సమన్వయంతో బ్యారికేడింగ్ పార్కింగ్ వేదిక ఏర్పాటు చేయాలన్నారు. సభ వేదికను పలు రంగుల పూల తో అలంకరించాలన్నారు. విద్యుత్ లో ఏలాంటి అంతరాయం కలగాకుండా చూడాలన్నారు. మెదక్ పట్టణం శుభ్రం గా ఉండేలా చూడాలని ,సున్నపు లైన్ వేయాలని, ప్రోటో కాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు, స్వాతంత్ర సమర యోధులకు ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వలన్నారు. స్వయం సహాయక బృందాలను,యువతను సమీకరించాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయం వేడుకనువిజయవంతంగా నిర్వహించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవం లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ మహేందర్,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో దొంగల హల్చల్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు అర్ధరాత్రి హల్చల్ చేశారు. మండలంలోని శ్రీ సాయి గణేష్ సిమెంట్ షాప్, శ్రీ మణికంఠ ట్రేడర్స్, ఎం ఆర్ చాయ్ షాప్ లో చోరీకి పంపగలరు. శ్రీ సాయి గణేష్ ట్రైలర్స్ లో వెనుక నుంచి గోడ పగలగొట్టుకొని లోనికి ప్రవేశించి చింతల 100 చేసి దుకాణంలో ఉన్న సుమారు 80000 రూపాయలు, సామాగ్రి ని ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఉదయం షాపులు చోరీకి గురైనట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దొంగలను పట్టుకోవడం కోసం బొమ్మరా ప్రయత్నాలు చేస్తున్నారు.

## స్వచ్ఛ దానం-పచ్చదనం లో భాగంగా ధన మహోత్సవం లో మొక్కలు పెంపకం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: స్వచ్ఛదనం –పచ్చదనంలో భాగంగా వన మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి,ఆశ వర్కర్ అంగన్వాడి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదువరులను అక్షంతలా తో ఆశీర్వదించిన కులకచర్ల పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీ కనకం మొగులయ్య,

**- పరిగి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు కర్రే. భరత్ కుమార్**





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 10 శ్రీ సాలెటి నర్సిములు కుమారుడు శ్రీ నరేష్, కుటుంబ సభ్యులు శ్రీ సురేష్, బందు మిత్రులారా అభినందనలతో “వివాహం” విజయచెంద్ర ఫాంక్షనల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమం చిన్నయ్య వెంకటేశం ఎల్లయ్య వెంకటయ్య బాబాయ్య, చుక్కయ్య వెంక్రటాములుజె . వెంకటయ్య “కె ప్రకాష్ డి బాబు . నర్సిములు . వెంకట్ కె వినోద్ ఆంజనేయులు . ఆంజనేయులు కె పెంటయ్య శ్రీనివాస్ , చిన్నగోపాల్ “ ఎల్లయ్య , కె . శ్రీనివాస్, డి . వెంకట్, గణేష్ తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ వల్లే జితేందర్ గౌడ్.



తెలంగాణ కెనటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మెదక్ రోడ్డులోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూలుకు వెళ్తుండగా జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. మున్సిపాలిటీ కమిషనర్, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు,, ఫారెస్ట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆశ వర్కర్ కు ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 9 : నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన ఆశ వర్కర్ న్యాకపు లక్ష్మీ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైంది. తను పనిచేస్తున్న మెండోర ఆరోగ్య కేంద్రంలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురికావడంతో, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి అండగా రూ.10 వేల రూపాయలను అందజేశారు. అ డబ్బులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెంజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నేడు అంజనాద్రి క్షేత్రంలో సామూహిక హనుమాన్ చాలీసా: పట్లోళ్ల సునీత కిషోర్ కుమార్

తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 9 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గేటు వద్ద గల అంజనాద్రి క్షేత్రంలో శనివారం నాడు శ్రావణమాసం రెండవ శనివారం పురస్కరించుకొని సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు అంజనాద్రి క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులు పట్లోళ్ల సునీత కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు ఉదయం 8 గంటలకు అభిషేకం, అర్చనలు, ఉదయం 9 గంటలకు 41సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అంజనాద్రి క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులు పట్ల సునీత కిషోర్ కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా 10 న్యాయవాదులపై జరుగుతు న్న దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని రాష్ట్ర బీసీ కమిషన్ మెంబెర్ శుభప్రద్ పటేల్ అన్నారు. జనగామలో న్యాయవాదులపై దాడికి నిరసనగా వికారాబాద్ బార్ కౌన్సిల్ అద్వర్యం లో న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్షకు శుభప్రద్ పటేల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ. ఇటీవల న్యాయవాదులపై ప్రతి చిన్న విషయానికీ దాడులు జరుగుతున్నాయని, దాడుల నుంచి న్యాయవాదు లకు సరైన భద్రత ఉండాల్సిన అవసరం ఉందని, ఇందు కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాల్సిన అవ సరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమైందని, ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రతి నిత్యం ప్రజల పక్షాన పోరాడే న్యాయవాదుల పై దాడి సరికాదని శుభప్రద్ పటేల్ తెలిపారు. ఈ క్రమంలోనే సాయంత్రం దీక్ష చేస్తున్న న్యాయవాదులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్కయ్యుమ్,జనరల్ సెక్రెటారీవెంకటేష్ సీనియర్ న్యాయవాదులు కమల్

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి.

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9: స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో శుక్రవారం స్థానిక ఎన్నికల సన్నద్ధం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం స్థానిక ఎన్నికల కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సన్నద్ధం కావాలన్నారు. నూతన వార్డుల ఏర్పాటు, వార్డుల విభజన, జనాభా, లింగ నిష్పత్తి ప్రాతిపదికన రికార్డు చేయాలన్నారు. రిజర్వేషన్ల అంశం ప్రభుత్వ పరిధిలో ఉన్నందున,తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు గ్రామా ,మండల స్థాయిలో సమాచారాన్నిక్రోడీకరించుకోవాలని ~~సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,~~ జెడ్పి సీఈఓ ఎల్లయ్య,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,ఎంపీ ఓలు, ఎంపీడీవోలు,ఆపరేటర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటిన యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్



తెలంగాణ కెరటం, ఆగస్టు 09, మందమర్రి యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మందమర్రి పట్టణ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటినా యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నాయకులు ఈ రోజు మనం ఇండియన్ యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ రోజు మనం మన దేశ భవిష్యత్తు కోసం కొత్త ప్రయాణాన్ని ప్రారంభించి మన దేశం అనేక నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది అయితే ఈ సవాళ్లకు మనం పరిష్కారాలు కనుగొనడం జరుగుతుందని మన దేశంలోని యువత ఏకం కావాలి, కలిసి నిలబడాలి, దేశం కోసం పని చేయాలి. భారత యువజన కాంగ్రెస్లో యువత దేశ రాజకీయాల్లో పాల్గొనేందుకు, దేశ సమస్యలకు పరిష్కారాలు కనుగొని, దేశ ప్రగతికి దోహదపడేలా వేదిక కల్పిస్తున్నాం. నేడు యువతకు సాధికారత కనిపిస్తూ, నేడు దేశ ప్రగతి దిశగా పయనిస్తున్నాం. భారతమాతకు విజయం యువశక్తి చిరకాలం జీవించాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓరగంటి సురేందర్, కూకట్ల తిరుపతి యాదవ్, మాయ తిరుపతి, టింకు, మహేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**-ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున మొక్కలు నాటి స్వచ్ఛదనాన్ని పచ్చదనాన్ని పెంపొందించాలి**

**-దుబ్బాక సిఐ శ్రీనివాస్**



దుబ్బాక:ఆగస్టు09,(తెలంగాణ కెరటం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సీపీ గారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్ లో మొక్కలను నాటడం జరిగిందని సిఐ శ్రీనివాస్, ఎస్సై గంగరాజు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ,స్వచ్ఛదనం– పచ్చదనం అనే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పచ్ఛదనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలాన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్ట 9): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో స్వచ్ఛదనం పచ్చదనం %ం% వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు జిల్లా కలెక్టర్ బధవాత్ సంతోష్ మరియు ఆర్డీఓ , మున్సిపాలిటీ కమిషనర్ , మున్సిపాలిటీ చైర్మన్ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



## ప్రతి ఒక్కరూ తమ పేరు మీద ఒక మొక్కని నాటాలి.

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ ఆర్ఎస్ శ్రీనివాస్
- స్వచ్ఛతనం పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా.





కాప్రా/ జవహర్ నగర్, ఆగస్టు 9 (తెలంగాణ కెరటం) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 డివిజన్ గబ్బిలాల పేటలో ఇంటింట మొక్కలు నాటాలని మొక్కలు పంచుతూ ప్రచారం చేశారు. ఇందులో భాగంగా అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో భవనాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి మేయర్, కమీషనర్ చుట్టుపక్కల పరిశుభ్రత గూర్చి వివరిస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రగతి నగర్ లో 14 ఏళ్ల బాలుడికి డెంగ్యూ జ్వరం రావడంతో వారి కుటుంబాన్ని జాగ్రత్తలు సూచించి వారి ఇంటి చుట్టూ శానిటైజింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు వేణు, మున్సిపల్ సిబ్బంది, డాక్టర్ సుస్మిత, నర్సింగ్ సిబ్బంది, ఆశా వర్కర్లు వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళ
- ఇల్లు తాకట్టు పెట్టిన సరిపోని డబ్బులు
- అప్పు చేసి ఆస్పత్రి బిల్లు కట్టారు
- మెరుగైన వైద్యం కోసం దాతల ఎదురుచూపు
- ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు



దుబ్బాక:ఆగస్టు09 (తెలంగాణ కెరటం) రెక్కడితే గాని డొక్కాడని బ్రతుకులు కూలీ నాలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబమది. అంతలో ఆ కుటుంబానికి ఆపద వచ్చింది. కానీ ఆదుకునే నాథుడు కరువయ్యారు. ప్రస్తుతం ఆ కుటుంబం కష్టం నుంచి బయటపడేందుకు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. వివరాల్లోకి వెళ్లితే.దుబ్బాక పట్టణానికి చెందిన మాడ అమృత భర్త పెద్ద నర్సింలు దుబ్బాకలో నివసిస్తుంది. ఆమెకు నలుగురు కూతుర్లు ఉన్నారు. గత సంవత్సర కాలం నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. వైద్యుల సలహా మేరకు స్కానింగ్ చేయించుకోగా కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, కిడ్నీ పూర్తిగా పాడైపోయిందని, కిడ్నీ ని తొలగిస్తే తప్ప ప్రాణాపాయ స్థితి నుండి మెరుగు పడదని వైద్యులు తెలిపారు. దీంతో ఉన్న ఇల్లు కాస్త తాకట్టు పెట్టి ఆపరేషన్ చేయించి తొలగించారు. ఆపరేషన్ కోసం ఇల్లు తాకట్టు పెట్టిన డబ్బులు సరిపోకపోవడంతో ఇరుగుపొరుగు వారి వద్ద అప్పు చేసి ఆస్పత్రిలో బిల్లును కట్టారు. అయినా ఆరోగ్యం కుదుట పడలేదు. మరింత మెరుగైన వైద్యం కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని చుట్టుపక్కల ప్రజానీకం, కుటుంబీకులు ప్రాధేయ పడుతున్నారు. సాయం చేయాలనుకునే దాతలు మాడ సురేష్ 9030608024 కు ఫోన్ పే పంపి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## పిట్లం మండలంలో భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 9 కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో శుక్రవారం నాడు నాగ పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పలు దేవాలయంలో నాగదేవత విగ్రహాలను అలయాలలోని అర్చకులు ప్రత్యేక పూజలు చేసి నాగదేవతకు మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం నైవేద్యం సమర్పించారు. మహిళలు నాగదేవత విగ్రహాలకు పాలు పోసి పూజలు నిర్వహించారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవ నాగుల ప్రతిష్ట కార్యక్రమం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి ఆ(గస్టు 9): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నవ నాగులను ఉదయం 4:10 నిమిషాలకు ప్రతిష్టించారు. నవ నాగుల ప్రతిష్టకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం నాగుల పంచమి కావడంవల్ల విశేష భక్తజనం నవ నాగులకు ఆవుపాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. దేవలయ కమిటీ చైర్మన్ కొరివి చంద్రశేఖర్. ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి బాలరాజు. శ్రీను. ఆలయ కమిటీ సభ్యులు అచ్చంపేట మున్సిపాల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు. నవ నాగుల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా ఫ్రైడే - డ్రైడే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,09 : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమములో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణములోని అన్ని వార్డులలో (%ూ+%) సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు, ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించి నీరు నిలువకుండా చర్యలు తీసుకున్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలలో పరిసరాలను శుభ్రం చేయడం చేశారు. శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు ఇచ్చారు. వనమహోత్సవంలో భాగంగా రోడ్డు డివైడర్ మధ్యలో, ఐలాపూర్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వార్డు కౌన్సిలర్సు, టిపివో ప్రవీణ్, ఏఈలు అరుణ్ కుమార్, తిరుపతి, లక్ష్మి, టిపిఎస్ రమ్య, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా ఆలయ కమిటీల ధార్మిక సమ్మేళనం.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల పలకపల్లి శివాలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ధార్మిక సమ్మేళనం ఏర్పాటు చేశారు 51 మందిరాల ఆలయ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధార్మిక మండలి సభ్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో నల్లమల్ల అచ్చంపేట ప్రాంతానికి 51 మందిరాలు మంజూరు కాబడ్డాయని. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల ఆలయ కమిటీలతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పలకపల్లి నందు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆలయాలు చెంచుగూడేలలో వెనుకబడిన ఎస్సీ, బీసీ కాలనీలలో నిర్మాణం కానున్నాయని అన్నారు అనంతరం. అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి అంజనీ దేవి మాట్లాడుతూ ఆలయాలు త్వరితగరత నిర్మాణం చేసుకోవడంలో ఆలయ కమిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అన్ని ఆలయ కమిటీలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జాయింట్ అకౌంట్స్ ఓపెన్ చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి డాక్టర్ అనురాధ మేడం ఆలయాలకు మా వంతుగా వాటి నిర్మాణంలో సహకరిస్తామని తెలియజేశారు. ఆలయాలు ప్రజలలో శాంతిని ఆధ్యాత్మిక చింతనను కలిగించడం ద్వారా మరింతగా ప్రశాంత వాతావరణంలో జీవించవచ్చని అన్నారు. ఈ ఆలయాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఎస్ ఎస్ ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి శ్రీమాన్ విష్ణు మాట్లాడుతూ ఇప్పటి వరకు మేము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1000కి పైగా ఆలయాలు నిర్మించామని అవి అన్ని కూడా చాలా చక్కగా ప్రజలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. తెలంగాణ లో కూడా అదే విధంగా వికాస తరంగిని సూచనలతో మీ గ్రామాలలో మందిరాలు నిర్మాణం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ , సెంట్రల్ కమిటీ కోశాధికారి అశోక్ రావు, వికాస తరంగిణి పూర్వ సంఘటన కార్యదర్శి భవాని ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ శివప్రసాద్, పూర్వ జిల్లా కార్యదర్శి పల్స గోపాల్ యాదవ్, అచ్చంపేట వికాస తరంగిణి బాధ్యులు కొండల స్వామి గారు, లావణ్య , విజయ్ కుమార్, శ్రీరామ్, కళ్యాణ్ చక్రవర్తి , గోవిందు ,వెంకటేష్ గారు,నిరంజన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడ గ్రామాన్ని సందర్శించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్

- తరచుగా దుద్దెడ గ్రామం వద్ద పెద్ద పెద్ద వాహనాలు అదుపుతప్పి బోల్తా పడుతున్నందున స్పీడ్ తగ్గించడానికి రోడ్ స్టాపర్ మరియు రోడ్ సేఫ్టీ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది
- ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం
- సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి
- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు స్టాపర్స్ మరియు సిగ్నల్స్ బోర్డ్స్ ను ను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. స్టేట్ హైవే అయినందున వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మరియు గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గ్రామంలో సామరస్య వాతావరణం గురించి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..

- రాచకొండ కమీషనర్ సుదీర్ బాబు..







మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు 9 (తెలంగాణ కెరటం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, నేరేడ్మెట్ కమిషనరేట్ కార్యాలయము నందు నేడు మీడియా సమావేశం నిర్వహించారు. రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. కోటి 26 లక్షల విలువ చేసే నగలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దొంగల ముఠా ట్రావెల్స్ బస్సులను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతుంటారని తెలిపారు. మా సిబ్బంది అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి దొంగలను పట్టుకున్నామని తెలిపారు. అరెంజ్ ట్రావెల్స్ బస్సులను టార్గెట్ చేసుకొని బస్సులో వెళ్తున్న వారి బంగారు ఆభరణలను దొంగిలిస్తారని తెలిపారు. క్రెటా కార్ లో అరెంజ్ ట్రావెల్స్ బస్సును వెంబడించి మధ్యలో బస్సు ఆగినప్పుడు దొంగతనానికి పాల్పడతారని అన్నారు. ముంబై నుండి బంగారం ఆభరణలను తీసుకెళ్తున్న వారిని ఎక్కువగా టార్గెట్ చేస్తారని తెలిపారు. ఈరోజు కేసులో ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అరెస్టు చేసిన ఏ -3 సోనూ టాగూర్ మధ్యప్రదేశ్ చెందిన వ్యక్తి ని తెలిపారు. మరో ఇద్దరు పరారీ లో ఉన్నారని వారిని కూడా అతి త్వరలో పట్టుకుంటామని వీరి దగ్గర నుండి 1,832 గ్రాములు బంగారు ఆభరణములను స్వాధీనం చేసుకున్నట్లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

## మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలి.

తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి :ఆగస్టు 9 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని వ్యవసాయ శాఖ శాఖ ఏడిఏ. రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద ఆరేపల్లి.. లింగారెడ్డిపల్లి. కొత్తపల్లి గ్రామాలు వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. స్వచ్ఛధనం. పచ్చదనం కార్యక్రమంతో గ్రామాల్లో చెట్టు నాటి కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని. నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్. ఆరేపల్లి మాజీ సర్పంచ్ కరుణాకర్. అంగన్వాడీ టీచర్లు. ఆశ వర్కర్లు.ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అష్టలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి గాజుల పూజ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,09 : కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా గాజుల పూజ నిర్వహించారు. ఇందులో భాగంగా సహస్ర దీపాలంకరణ మండపంలో అమ్మ వారి ఉత్సవమూర్తిని గాజులతో అలంకరించి, ఆలయ అర్చకులు ఇందూరి మధుసూదనా చారి, శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్ ల వైదిక నిర్వహణలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రావణమాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమానికి కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ ముత్యాల గంగాధర్, చౌటుకూరి అంజయ్య, ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, గంగాధర్, సతీష్, భూమయ్య, పురుషోత్తం, అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్, తిరుక్కోవేల కిషోర్, గోవిందుల రవళీధర స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్లో పచ్చదనం పచ్చదనం కార్యక్రమం

**-మొక్కలు దాటిన అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి**

**-సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, మరియు పోలీస్ సిబ్బంది**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మొక్కలు నాటాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలిపారు నేటి మొక్కలే రేపటి వృక్షాలని పర్యావరణ పరిరక్షణ గురించి పుట్టినరోజులు తదితర కార్యక్రమాలలో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన గాలి భావితరాల వారికి అందించడానికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పడడానికి మొక్కలు బాగా సహకరిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, శ్రీధర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఆర్ఎస్ఐ వెంకటరమణ, మరియు పోలీస్ అధికారులు, సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన ప్రణవ్,,




హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి ఆగస్టు 9 ఎలక్ట్రిక్ బైక్ ల వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు రానున్న రోజుల్లో మన ప్రాంతంలో బైక్ ఫ్యాక్టరీ నెలకొల్పే అవకాశం హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో JS-E-BIKES EV నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ శుక్రవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్ ల వాడకం వల్ల అతి ప్రమాదకరమైన కాలుష్యాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ్ళ ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని... అందువల్ల వాహనదారులు ఎలక్ట్రిక్ బైక్ ల వైపు దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బైకులను విరివిగా ప్రతి ఒక్కరు వాడినట్లయితే పెట్రోల్ డీజిల్ వంటి ఇబ్బందులు ఉండబోవని... అలాగే ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని నియంత్రించడానికి దోహద పడినట్లు అవుతుందని ప్రణవ్ అన్నారు. రానున్న రోజులలో హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లను తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశం ఉన్నట్లు షోరూం నిర్వాహకులు తనకు చెప్పడం జరిగిందని... ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే మన ప్రాంతానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక్క హుజరాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లకు సంబంధించిన ఎనిమిది డీలర్ షిప్ లు ఈ ప్రాంతానికే ఇవ్వబోతున్నట్లు నిర్వాహకులు తెలపడం ఆనందదాయకంగా ఉందని... ప్రస్తుతానికి 8 మోడల్స్ అందుబాటులో ఉన్నట్లు వారు చెప్పారని ఆసక్తికరమైన విషయం ఏమిటంటే నూతన టెక్నాలజీతో రూపొందించబడిన ఈ ఎలక్ట్రిక్ బైకులను ఒకే ఒక చార్జింగ్ తో రికార్డు స్థాయిలో 300 కిలోమీటర్ల వరకు ప్రయాణించే అవకాశం ఉండడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. మన హుజరాబాద్ కు సమీపంలోనే ఉన్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ షో రూమ్ కు సంబంధించిన హెడ్ ఆఫీస్ ను నెలకొల్పడం వల్ల అందరికీ ఉపయోగపడుతుందని ప్రణవ్ పేర్కొన్నారు తన చేతుల మీదుగా ఈ షో రూమ్ లో ప్రారంభింప చేయడం పట్ల ప్రొప్రైటర్లు జానీ.. శంకర్..
తిరుపతి తదితరులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. జమ్మికుంట లో నెలకొల్పిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను సందర్శించి అందుబాటులో ఉన్న ఎనిమిది మోడల్స్ లలో తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడానికి ముందుకు రావలసిందిగా ప్రణవ్ పిలుపునిచ్చారు.
సందర్భంగా ఎలక్ట్రికల్ స్కూటీనడిపిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించేందుకు 3కే రన్.

**-పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం పై శుక్రవారం అవగాహన కల్పించేందుకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో 3ఎ రన్ నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని జివిఎన్ బీడీ కళాశాల నుంచి స్థానిక అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ స్టేడియం వరకు 3కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు యువతకు అవగాహన కల్పించేందుకు త్రికెన్ నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తమ ఇంటిలో పాటు మొక్కలను నాటి వాటిని సంరక్షిత బాధ్యత తీసుకోవాలని అన్నారు. పచ్చదనం వల్ల పారిశుద్ధ్యం వల్ల జరిగే మేలును వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాన్, మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్,మరియు కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూ ఐ ,యువకులు ప్రజలు మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలకు కారకులు ఎవరు?



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్ట్ 09 మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై మృతి చెందిన ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన అనిరుద్ అనే విద్యార్థి మృతదేహాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల పరిశీలించారు......మృతి చెందిన ఎల్లారెడ్డిపేట విద్యార్థి అనిరుధ్ కుటుంబానికి మరియు ఆరపేట గ్రామానికి చెందిన రాజారాపు గణదిత్య కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పాఠశాలలో ఇటువంటి సంఘటనలు రెండుసార్లు జరగడం చాలా బాధాకరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు..విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు..జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందజేశారు......

# నూతన ఎంపీడీవో, ఎంపీవోలను సన్మానించిన కొత్త కొండపల్లి గ్రామస్తులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రానికి నూతనంగా ఎంపిడిఓగా నూతనంగా వచ్చినటువంటి మండల అధికారులు అయిన ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీవో చంద్రశేఖర్, లకు శుక్రవారం కొత్తగుంటపల్లి గ్రామంలో గ్రామ నాయకులు డీలర్ రఘురాములు, జైపాల్ రెడ్డి, మల్లేష్ లు అధికారులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనంతరం గ్రామం లో పచ్చదనం పారిశుధ్యం కార్యక్రమంలో చెట్లు నాటారు. గ్రామ అభివృధి కి కృషి చేయాలని ప్రజలు అధికారులకు కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ సెక్రెటరీ హరి ప్రసాద్, ఏపీ ఓ ఇమామ్ అహలి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజీవ్ ,టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో "స్వచ్ఛదనం - పచ్చదనం"

**– ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,**



కీసర / దమ్మాయిగూడ, ఆగస్టు 9 (తెలంగాణ కెరటం) కీసర, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో నేడు " డ్రైడే – ఫ్రైడే కార్యక్రమం "సందర్భంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియ, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దమ్మాయిగూడలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటికీ తిరుగుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి అవగాహన కల్పించారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజుల కొకసారి మార్చాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారు. "పచ్చదనం" లో భాగంగా ప్రజలంతా కూడా తమ ఇళ్ళ వద్ద మొక్కలను నాటి సంరక్షించుకోవాలని ప్రతి రోజూ ఇంటి ఆవరణలో గల మొక్కలకు నీరు పట్టాలని తెలిపారు. పచ్చని మొక్కలతో కాలుష్యం తగ్గించుకోవచ్చు అని శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ అన్ని వార్డులలో పచ్చధనంగా ఉండాలని ఇంటి ఇంటి కి మొక్కలు పంచిపెట్టడం జరిగిందని తెలిపారు. ఖాళిగా ఉన్న ప్రదేశాలలో, వాటర్ ట్యాంక్ లవద్ద మొక్కలు నాటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నాగమణి, విద్యాశాఖ అధికారిని విజయ లక్ష్మి , అన్ని వార్డుల కౌన్సిలర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్ , బిల్ కలెక్టర్స్, మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా సంఘాల నాయకులు, నర్సింగ్ ఆఫీసర్లు,ఏఎన్ఎంలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కాలని ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజా ప్రతినిధులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలలో గల తుమ్మన్ పేట గ్రామంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీఓ జెట్టి రాఘవులు, ఎంపీవో నర్సిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి , సుధాకర్ గౌడ్ , తిరుపతి రావు రమేష్, సురేష్, నిరంజన్ గౌడ్, అనిల్ గౌడ్, శ్రవణ్ రావు, చిన్న జంగయ్య, ఎండ్. మాక్స్ ద్ , అంగన్వాడీ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొని గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రలను సందర్శించి తగు సూచనలు చేస్తూ మొక్కలు నాటారు.

# కార్మికురాలి కుటుంబానికి చైర్పర్సన్ భరోసా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్ట 9:కామారెడ్డి మున్సిపల్ కార్మికురాలు గంగని జ్యోతి తల్లి అయినా గంగని ఎల్లవ్వ మృతిచెందగా, ఈ మేరకు శుక్రవారం ఆమె ఇంటికి వెల్లి పరామర్శించిన మున్సిపల్ ఛైర్పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్మికురాలి కుటుంబానికి అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు. ఆమె వెంట కౌన్సిలర్లు, వార్డ్ కౌన్సిలర్ పిడుగు మమత, సాయిబాబా, పాత శివ, చాట్ల వంశీ,మాజీ కౌన్సిలర్ జూలూరు సుధాకర్, మున్సిపల్ సిబ్బంది, యూనియన్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నాగుల చవితి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.

**-శ్రీ వాసవి మాతకు కిలో వెండి బహుకరించిన ఎమ్మెల్యే.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):నాగుల చవితి సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించే శ్రీ ఆశ్లేష బలే పూర్వక శ్రీ నాగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి డాక్టర్ అనురాధలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత కిలో వెండి బహుకరించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కన్యకా పరమేశ్వరి ఆలయం కు వచ్చి కిలో వెండి బహుకరిస్తానని హామీ ఇచ్చిన ప్రకారం శుక్రవారం శుక్రవారం ఆలయం కు వెళ్లి మొుక్కులు తీర్చుకున్నారు. అనంతరం నాగుల చవితి సందర్భంగా వేద పండితులు నిర్వహించే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పుగుత్తులను తొలగించండి.

**-మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి**



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 09, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో గల రైతు తిరుపతి రెడ్డి ఆయిల్ పామ్ తోటను మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి మరియు ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్ సందర్శించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మర్కుక్ మండలంలోని ఆయిల్ ఫామ్ తోటలు గుత్తులు వేసే దశలో ఉన్నాయని తెలియజేశారు. ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను (అబీలేషన్) తీయుట పై రైతులకు గురువారం రోజు అవగాహన కల్పించారు. సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తాయని,ఒకే మొుక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయని,తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే,తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలని,ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ములుగు ఆయిల్ పామ్ చెట్టు ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో,మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# 4వ,5వ,వార్డులో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 కామారెడ్డి పరిధిలోని 4,5వార్డ్, లోని, స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం, ఏర్పాటు చేశారు,గడ్డం ఇందు మొక్కలు నాటి మాట్లాడుతూ, మానవ మనుగడకు మొక్కల జీవనాగారం అని ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను నాటాలని అలాగే పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్, లడ్డు ఇమ్రాన్ మోయినుద్దీన్,పాత శివ, చాట్ల వంశీ, కృష్ణమూర్తి, పిడుగు మమత సాయిబాబా,స్పెషల్ ఆఫీసర్ రమ్య, అంగన్వాడి టీచర్,సుజాత, సునీత, ఏఎన్ఎం,పద్మ, ఆశ వర్కర్లు,శిరీష సౌమ్య, ఆర్పీలు,మౌనిక, మాధవి, రాజేశ్వరి, ఆస్మా,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# మెట్ పల్లి మండలం, పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మరణాలకు కారణాలు ఏంటి?

**-పెద్దాపూర్ గురుకుల పాఠశాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్...**



తెలంగాణా కెరటం : మెట్ పల్లి ప్రతినిధి,ఆగస్ట్ 09బీ పెద్దపూర్, గురుకుల పాఠశాలలో నెల రోజులు గడవక ముందే మరో విద్యార్థి మరణించడం, ఇద్దరి పరిస్థితి విషమించడంతో హుటాహుటిన ప్రభుత్వం దిగివచ్చింది...పెద్దాపూర్ సంఘటన తెలుసుకొని వచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాఠశాలను సందర్శించారు అలాగే పాఠశాలలో సమస్యలను, పాఠశాల యజమాన్యంతో మరియు అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది. అలాగే జాయింట్ కలెక్టర్ గారితో మాట్లాడి పాఠశాల యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించి సమస్యలకు కారణమేవరో వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.....

# బోనాల పండుగ సందర్భంగా ప్రగతి నగర్ లో రోడ్ల మరమ్మత్తు..

**– 21వ డివిజన్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో..**



కాప్రా/ జవహర్ నగర్ (ఆగస్టు 9) తెలంగాణ కెరటం.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 డివిజన్, ప్రగతి నగర్ కాలనీ బోనాల పండుగ సందర్భంగా రోడ్ల మరమ్మత్తు చేపట్టామని 21 డివిజన్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21 వ డివిజన్ ప్రజలకు తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని అన్నారు. కాలనీలలో పలు సమస్యలు మా దృష్టికి వచ్చిన తక్షణమే వాటిని తీర్చే దిశగా మేము పనులు చేపడుతున్నామని అన్నారు. మిగిలి ఉన్న డ్రైనేజీ పనులను అతి త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. 21 డివిజన్ జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ లోనే ప్రథమ స్థానములో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అన్నారు. ప్రగతి నగర్ లో పోచమ్మ గుడికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కాలనీలోని బోనాల పండుగకు పుర ప్రముఖులకు ఆహ్వానం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ నీ ప్రారంభించిన జిల్లా ఎస్పీ సింధు శర్మ






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో జిల్లా ఏస్పి శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు బాగున్నాయని, ఇలాగే పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ నీ ప్రారంభించి..

# హర్ ఘర్ తిరంగా...

**-ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరిద్దం...దేశ భక్తిని చాటుదాం...**
**-బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ ...**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 09 జాతి ఐక్యత, సమగ్రత పట్ల నిబద్ధతతో త కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలందరితో పాటు పార్టీ కార్యకర్తలు,ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా 'హర్ ఘర్ తిరంగ – తిరంగ యాత్ర'ను ఉత్సాహంగా జరుపుకోవాలని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలం బొమ్మనపెల్లి గ్రామంలో మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి పైడిపల్లి శ్రీనివాస్ మాట్లడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రజలు 'హర్ ఘర్ తిరంగ అభియన్' ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటున్నారు పేదలు, సంపన్నులు.. చిన్న ఇల్లు, పెద్ద భవనం అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మగౌరవంతో త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తున్నారు. ఇంకా సెల్ఫీలు తీసుకొని, వాటిని సోషల్ మీడియాలో గర్వంగా పోస్ట్ చేస్తున్నారు. కాలనీలో కానీ, సొసైటీలో కానీ ఒక ఇంటిపై జాతీయ జెండాను ఎగరేస్తే, మరుక్షణమే ఇతర ఇళ్లపైనా జెండాలు ప్రత్యక్షమవుతున్నాయి. త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి 'హర్ ఘర్ తిరంగ అభియన్' అనేది ప్రత్యేకమైన వేడుకగా మారింది.కావున మన మండలంలోని ప్రజలు అందరు 14,15వ తేదీలలో ఇంటి పై జాతీయ జండా ఎగరవేసి దేశ భక్తిని చాటాలని పిలుపునిచ్చారు. పై కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయడానికి హర్ గర్ తిరంగా మండల కోఆర్డినర్స్ గా కంది శంకర్, గందె చిరంజీవి లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,శక్తి కేంద్ర ఇంఛార్జి గందె చిరంజీవి, చట్ల నాగరాజు,గాజుల నరేందర్ రెడ్డి,బండి సందీప్,గంగు అనిల్,పసుల రాకేశ్,పశూపుల హరీష్, పోతుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు.గుర్తు తెలియని వాహనాల వేలం (స్క్రాప్).

**-మెదక్ జిల్లా పోలీస్ శాఖ అధికారిక ఫేస్ బుక్, ట్విట్టర్లలో వాహనాల పూర్తి వివరాలు**
**-జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి .**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిది ఆగస్టు 9:మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ. మెదక్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్టేషన్లలో యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు,గుర్తు తెలియని వాహనాలు స్క్రాప్ గా వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్లలో యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు,గుర్తు తెలియని వాహనాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 103 వాహనాలను వేలం వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వాహనాలకు సంబందించిన పూర్తి వివరాలను మెదక్ జిల్లా పోలీస్ శాఖ అధికారిక ఫేస్ బుక్, ట్విట్టర్లలో పొందుపర్చినట్లు వివరించారు. ఇతర వివరాల కోసం ఆర్ఐ శైలెందర్( 8712657912), ఆర్.ఎస్.ఐ మహిపాల్ (8712657911 ), గార్లను సంప్రదించాలని సూచించారు. గమనిక వేలం వేయు తేదీ:21.08.2024. వేలం వేయు స్థలం: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా అవుసులపల్లి కి మార్చబడింది అన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకు అడుగులు వేద్దాం.

**-అందరం కలిసికట్టుగా అభివృద్ధి కి దోహద పడదాం.**
**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9:సమస్యల పరిష్కారం కొరకు అందరం కలిసి అడుగువేద్దామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 12వ వార్డులోని మాధవ నగర్ కాలనీలో స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్ ల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మెదక్ నియోజకవర్గంలోని ప్రజలు సమస్యలను పరిష్కరించడమే తమ యొక్క లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మదనపల్లి డాక్టర్. రోహిత్ రావ్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణానికి విచ్చేసిన ఆయన క్యాంపు కార్యాలయానికి వచ్చి పలువురు చెప్పిన సమస్యలపై స్పందిస్తూ ప్రజలతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయడం కోసం కృషి చేస్తారని తెలిపారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం..









కాప్రా/ జవహర్ నగర్, ఆగస్టు 9 (తెలంగాణ కెరటం)కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ పాఠశాల యందు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. 18 వ డివిజన్ యందు ఇంటింటికి తిరుగుతూ మొక్కల ప్రచారం చేపట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్, స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రామ్ ప్రత్యేక అధికారి క్రిష్ణా రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఎల్ తాజ్ మోహన్ రెడ్డి, డిప్యూటి మేయర్ ఆర్ ఎస్ శ్రీనివాస్, డి ఇ మాధవ చారి, ఆర్ ఓ ప్రభాకర్, కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## నామ నిత్యశ్రీ మెదక్ జిల్లా కే గర్వకారణం.

**-జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9:అంతర్జాతీయ ఛాంపియన్షిప్-2024, బంగారు పతకాన్ని సాధించిన నామ నిత్యశ్రీ నిత్యశ్రీని అభినందించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మార్టియల్స్ ఆర్ట్స్ కరటి ఛాంపియన్షిప్ 2024"ను హైదరాబాదులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో 30 దేశాల నుంచి 3,000 మంది బ్లాక్ బెల్ట్ సాధించిన వారు పాల్గొనగా మన మెదక్ జిల్లా నుంచి నామ నిత్యశ్రీ పాల్గొని ఛాంపియన్షిప్ 2024 తో పాటు బంగారు పతకాన్ని సాధించిందని, నిత్యశ్రీ గెలుపొందడం మెదక్ జిల్లాకే గర్వకారణం అని, జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. నిత్యశ్రీ మాట్లాడుతూ నగేష్ మల్లారి ,దినకర్ మాస్టర్ల సారథ్యంలో కోచింగ్ తీసుకొని, నిత్యం వారి సూచనలు సలహాలు పాటిస్తూ విజయం సాధించాలని తెలిపారు. నిత్యశ్రీ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ కారణశీల,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొడుగులు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



తెలంగాణ కెరటం, ఆగస్టు 09, మందమర్రి చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలంలో గల పంచాయతీలోని పొన్నారం గ్రామ పంచాయతీలోనీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో, బిజెపి నాయకులు ధారా రవి, సాగర్ దంపతులు అందుగుల శ్రీనివాస్ యువసేన తరపున పాఠశాలలలోని విద్యార్థిని విద్యార్థులకు వర్షాకాలం నీ దృష్టిలో పెట్టుకొని గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులైనటువంటి సంజీవరావు ఆధ్వర్యంలో అధ్యక్షులు బీజేవైఎం యూత్ అధ్యక్షులు పెండ్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో గత 8 రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న బోనాల ఉత్సవాలు.

**-ఉత్సవాల హాజరైన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9:ఉప్పల్ లో గత 8 రోజులుగా అంగరంగ వైభవముగా జరుగుతున్న బోనాల ఉత్సవాలు, ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకు బోరంపేట మురళి ముదిరాజ్, స్థానిక ముదిరాజ్ బంధువుల ఆహ్వానం మేరకు హాజరై పూజా కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్టు లేకపోతే జీవమే లేదు.

**-జీవకోటి మనుగడకు చెట్టే మూలం.**
**-స్వచ్ఛధనం – పచ్చదనం ముగింపు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9:మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. గురుకుల విద్యార్థులతో మాట్లాడారు. జీవకోటి మనుగాడకు చెట్టే ఆధారమన్నారు. చెట్టు లేకపోతే ఏ జీవి బ్రతకడానికి అవకాశం లేదన్నారు. అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలాన్నారు. జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందులో 80 శాతం లక్షల మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపులో భాగంగా శుక్రవారం రెండు లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు.
ఆవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాలలో, చెరువులు, నదులలో,అటవీ భూములలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు.
చెట్లను నాటడమే కాకుండా, వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం చెట్లనాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్హో వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హౌగ్యాన్ సబ్సిడీ దారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, అధికారులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా మెదక్ పట్టణంలో వీరాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు, పుట్టలో పాలు పోసిన మైనపల్లి వాణి.

**-ఘనంగా పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు సతీమణి బైనంపల్లి వాణి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9; మెదక్ జిల్లా కేంద్రంలో నాగుల పచమి సందర్భంగా మెదక్ పట్టణ 9వ వార్డులో గల మళ్ళెం చెరువు వద్ద మైనంపల్లి వాణి హనుమంతరావు స్థానిక కౌన్సిలర్ల మేడి కళ్యాణి, జయశ్రీ ,రుక్మిణి లతో కలసి పాలు పోయడం జరిగింది. అనంతరం కట్ట కింద వీర హనుమాన్ దేవాలయం లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు, నాయకులు దుర్గాప్రసాద్, బొద్దుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మ దేవేందర్ రెడ్డి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 9:నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని కట్టకింద హనుమాన్ దేవాలయం వద్ద గల మల్లం చెరువు వద్ద పుట్టలో పాలు పోసి పండ్లు, పసుపు కుంకుమతో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభమైన సందర్భంగా ముందుగా మహిళలు అందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రావణమాసం అంటేనే పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించడం అని అన్నారు, ఈరోజు పుట్టకు పాలు పోయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని అన్నారు,నాగుల పంచమి రోజు నాగదేవత ఆరాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది అని అన్నారు. నాగ పంచమి రోజున నాగదేవతతో పాటు శివుడిని పూజించడం వల్ల కాలసర్ప దోషంతో సహా జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయని, జీవితంలో సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం మల్లం చెరువు వద్ద ఉన్న పుట్టలో పాలు పోయడం నాగదేవతను చేయడం జరుగుతుందని అన్నారు. శ్రావణమాసంలో అక్కచెల్లెళ్లు అందరూ పూజలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి,సుఖసంతోషాలతో ఉండాలని నాగుల పంచమి రోజు నాగ దేవతను కోరుకున్నట్లు తెలిపారు. వీరి వెంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రకళ, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం,మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజాగౌడ్, నాయకులు లింగారెడ్డి ప్రభు రెడ్డి, మధు, షాకీర్ తదితరులు ఉన్నారు.

# అమ్మలాంటి అడవిని నమ్ముకుని తోడుండే భూమి పుత్రులు ఆదివాసీలు.

**-అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ ఐటిడిఏ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి , ఆర్డీవో ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూమూలవాసులుగా, అమ్మలాంటి అడవికి తోడుండే భూమి పుత్రులుగా, కల్మశంలేని అనుబంధాలకు ప్రతీకలుగా ఆదివాసీలు నిలుస్తారని, అలాంటి గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి చెంచులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్య, వైద్యం,పైనే ప్రధాన దృష్టి పెట్టి వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఆదివాసి చెంచు గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని రంగాల్లో ఆదివాసీలు రాణించాలని సూచించారు.

# గిరిజనులు, చెంచుల అభివృద్ధికి విద్యే మూలం.

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.**
**-చెంచుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది . ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలి**
**-మన్ననూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):ఆదివాసీల అభ్యున్నతికి నిరంతరం గా కృషి చేస్తున్నామని, గిరిజనుల అభివృద్ధికి విద్యా తోనే అభివృద్ధి సాధ్యమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు ఐటీడీఏ చెంచు గిరిజన భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు హాజరయ్యారు.కలెక్టర్ బాదావత్ సంతోష్ ముందుగా మన్ననూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. గిరిజన భవన ఆవరణలో ఏర్పాటుచేసిన చెంచులక్ష్మి, కొమరం భీమ్ ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.గిరిజనుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు డోలు, వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ గిరిజన భవనానికి చేరు కున్నారు.గిరిజన, చెంచు విద్యార్థిని,విద్యార్థులు గిరిజన ఆదివాని సాంప్రదాయాలతో చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన, చెంచు ఉపాధ్యాయ, ఉద్యోగస్తులను శాలువా, మెమెంటో లతో కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.అనంతరం గిరిజన భవనంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపినారు 2004 నుండి ఆదివాసి దినోత్సవం జరపడం ప్రారంభించారు. ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీమ్ లాంటి వారు చాలామంది యోధులు గతంలో పోరాడినారని తమ యొక్క హక్కులనుసాధించుకునేందుకు వారు అనేక పోరాటంలో పాల్గొన్నారు.ఆదివాసీల హక్కుల గురించి చర్చించుకోవడానికి ఈ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపినారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనులు అందరూ చదువు మీద ప్రత్యేక శ్రద్ధని చూపించాలని తెలిపినారు. మంచిగా చదువుకుంటే భవిష్యత్తు తరాలకు మనం మార్గదర్శకంగా నిలబడతామని సూచించారు. ఈ పోటీ ప్రపంచంలో చదువు యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని ముందుకు సాగాలని అత్యున్నతమైన గౌరవమైన పోస్టులలో ఆదివాని బిడ్డలు నిలవాలని కలెక్టర్ సూచించినారు.మీకు ఏ ఇబ్బందులు ఉన్నా జిల్లా కలెక్టరేట్ యంత్రాంగం మీకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటుందని తెలిపినారు. ఆధార్ కార్డు రేషన్ కార్డులు అందరికీ వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వివరించారు.చెంచులు కొంతమంది తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా తాను ప్రభుత్వంతో మాట్లాడి అన్ని త్వరితగతిన పూర్తయ్యే విధంగా చేస్తానని తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి గిరిజన,చెంచుగూడానికి రోడ్డు నిర్మించి, విద్య వైద్యం మెరుగైన వసతుల కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఆదివాసీల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రపంచ సంస్కృతి, సమిష్టి జీవన విధానానికి ప్రాథమిక సాక్ష్యం ఆదివాసీలని,పరస్పర సహకారం, నిష్కల్మష జీవితాలకు నిలువుటద్దం చెంచు పుత్రులు అని కొనియాడారు.సహజ వాతావరణంలో స్వచ్ఛమైన జీవన విధానంలో జీవనం సాగిస్తున్న చెంచు పుత్రుల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు.చెంచు సంఘాలు సమిష్టిగా ఉంటూ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.వచ్చే ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాటికి ఆదివాసి భవనానికి కాంపౌండ్ వాల్ కిచెన్ షెడ్ ను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట ఆర్డిఓ మాధవి, జిల్లా చెంచు సేవా సంఘం అధ్యక్షులు నాగయ్య గిరిజన నాయకులు దాసరి శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, పెద్దిరాజు, శంకరయ్య నిమ్మల శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, తాహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09:యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం చేర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కొమ్ము రవి, కౌన్సిలర్లు చెవిటి లింగం,ముస్త్యాల తార యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడ్కా లింగం, నాయకులు కమలాకర్, సన్నీ, కర్కా సంతోష్, ఆరుట్ల వినీత్,సదానందం, బుడిగే రమేష్,అయిత శ్రీను, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ మండల్ లో త్రాగునీటిలో క్లోరినేషన్ క్వాలిటి క్వంటిటి చెక్



తెలంగాణ కెరటం ఆగస్టు 09 దర్మపురి నియోజక వర్గ ప్రథినిది :జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం తాళ్ళకొత్తపేట్ వెల్గటూర్ గ్రామాలలో త్రాగునీటిలో క్లోరినేషన్ క్వాలిటి క్వాంటిటీ పై జేజీఎం సెంట్రల్ టీమ్ వారు చెకింగ్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంకు స్తానిక తాశీల్దార్ శేఖర్ ఎంపిడీఓ రవీందర్ రెడ్డి ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ వివేకనంద లా సమక్షంలో త్రాగునీరుకు పరిక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏ ఈ వివేకనంద మాట్లాడుతు వెల్గటూర్ మండలంలో అన్ని గ్రామాలలో త్రాగునీరులో క్లోరినేషన్ గురించి పరిశీలించినా సెంట్రల్ టీమ్ వారు మంచినీరులో క్లోరినేషన్ ప్రామానికంగానె ఉన్నదని క్లోరినేషన్ శాతం 0. 4, నుండి 0.2 వచ్చిందని త్రాగునీరు పూర్తి సురక్షితం అని పేర్కొన్నారు ఒక్కవేల వర్షకాలం దృష్య నీటిని కాచి చల్లారినంక నీరు సేవించుతె ఇంక మంచిదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఓ అనీల్ సుద్దాల రమణయ్య గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి, ఆగస్టు 9.బాన్సువాడ డిపో ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి కోరారు. పిట్లం మండల కేంద్రంలో గల ఫంక్షనల్ యజమానులతో మాట్లాడి శుభకార్యాలకు ఆర్టీసీ ఇస్తున్న రాయితిని వాటి వివరాలను వెల్లడించారు. 200 కిలోమీటర్ల మేర ఒక సభ్యునికి 63 రూపాయలు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు కాగా ఎక్స్ప్రెస్ బస్సులకి 200 కిలోమీటర్లకు ఒక్కొక్కరికి 64 రూపాయల చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10 శాతం రాయితీతో ఇప్పుడు ఆర్టీసీ బస్సులను అందిస్తున్నామని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని బాన్సువాడ డిపో పరిధిలోని బస్ స్టేషన్ కంట్రోలర్లకు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి మండలంలో గల ఫంక్షన్ హాల్ యజమానులతో మాట్లాడి ఎవరికైనా రాయితీపై ఆర్టీసీ సేవలు కావాల్సిందే తమకు సంప్రదించాల్సిందిగా వారికి రాయితీ పత్రాలను తోపాటు కన్సల్టెన్ చేయాల్సిన నంబర్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పిట్లం బస్ స్టేషన్ కంట్రోలర్ సాయన్న,కండక్టర్ గంగాధర్,వినోద్,ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు

# కౌటాలలో ఘనంగా గిరిజన దినోత్సవం



తెలంగాణ కెరటం ఆగస్టు 09: కౌటాల మండల కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బాబు జగ్జీవాన్ రావ్ చౌరస్తా నుండి ఎస్ టీ కాలని వరకు భారీ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలోని కుంరం భీం విగ్రహం ముందర ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ప్రపంచ ఆదివాసి లోగో జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ చైర్మన్ సిడాం గణపతి,ఆదివాసీ జిల్లా నాయకులు కుమూరం మాంతయ్య లు మాట్లాడుతూ ఆదివాసి చట్టాల అమలులో కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల వలసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అభి వృద్ధి పేరుతో ఆదివాసుల అస్తిత్వం, మనుగడకు పూర్తి స్థాయిలో భంగం కలిగించే రీతిలో ఈ ప్రభుత్వాలు వ్యవ హారిస్తున్నయన్నారు, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించాలని,ప్రభుత్వం స్పందించి ఆదివాసీల దినోత్సవాన్ని సెలవు రోజుగా ప్రకటించాలని కోరారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర ఆదివాసి విధానాన్ని ప్రకటించాలని ఆ విధంగా ప్రభుత్వాలు చర్యలు చెపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, మన్నేవార్ సేవా సంఘం అధ్యక్షులు డబ్బా బాపు, గిరిజన ఉపాద్యాయుడు మడావి పొచ్చని, తాజా మాజీ సర్పంచ్ సోల బాపు, ఆత్రం సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను భాధితునికి అప్పగించిన ఎస్ఐ నీరేష్




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 10:పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సిఈఆర్ఐ టెక్నాలజీ తో కనుగొని చేర్యాల ఎస్ ఐ నీరేష్ భాధితునికి అప్పగించిన సంఘటన శుక్రవారం చేర్యాల లలో చోటుచేసుకుంది.

వివరాల ప్రకారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి కిషన్ జులై 20న తన సెల్ ఫోన్ ను పోగొట్టుకొని చేర్యాల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా చేర్యాల ఎస్ఐ నీరేష్ సిఈఆర్ఐ టెక్నాలజీ తో ఆ ఫోన్ ఎవరు వాడుతున్నారో గుర్తించి వారి నుండి సెల్ ఫోన్ స్వాదీనం చేసుకొని భాధితునికి శుక్రవారం అందచేశారు.

# పరిగి పురపాలక సంఘం ఆకుపచ్చ పట్టణంగా తీర్చిదిద్దాం పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్

**-స్వచ్ఛదనం- పచ్చదనం**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 10:పరిగి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో పురపాలక కౌన్సిల్ సభ్యులతో మరియు అధికారులతో కలిసి మొక్కలు నాటిన పురపాలక చైర్మన్ అశోక్ కుమార్ కమిషనర్ వెంకటయ్య వార్డ్ కౌన్సిలర్ తంగడపల్లి వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్థలాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలాలలో మొక్కలు విధిగా పెంచాలన్నారు పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాలలో, వెంచర్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పరిగి పట్టణాన్ని ఆకుపచ్చ పట్టణంగా తీర్చిదిద్దాలని యువత ముందుకు రావాలని జిల్లాలోనే పరిగి పట్టణాన్ని అగ్రస్థానంలో ఉంచుటకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు విరీగా నాటాలన్నారు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు సిబ్బందికి ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఎదిరే కృష్ణ రవీంద్ర ఎర్రగడ్డ పల్లి కృష్ణ శ్రీనివాస్ మునీర్ పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణకు ఆక్సిజన్ అందించే వికారాబాద్ అడవిలో ఉన్నటువంటి కాపాడాలంటూ వై గీత డిమాండ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 10:పూడూర్ దామగుండం ఆడవిలో 16000 (పదహారు వేల) రకాల చెట్లు ఔషధ గుణాలు కలిగి ఉన్నటువంటి (మెడిసినల్ ప్లాంట్స్) చెట్లు ఉండడం వల్ల ఈ గాలిలో అనేక రోగాలను నయం చేసే మహత్యం గా వర్ణిస్తారు. 500 అరుదైన చెట్లు. 2000( రెండువేల సంవత్సరాల)చరిత్ర కలిగిన పురాతనమైన చెట్లు వీటితోపాటు వివిధ రకాల జంతువులు, పక్షులు అనేక రకాలైన జీవరాసులు ఈ అడవిలో ఉన్నాయి. మొత్తం 12 లక్షల చెట్లను కొట్టి వేయడానికి ఫారెస్ట్, రెవెన్యూ, ఎండోమెంట్, పర్యావరణం ఇలా మొత్తం 16 శాఖలు కండ్లు మూసుకొని వి ఎల్ ఎఫ్ రాడార్ స్టేషన్ కోసం అనుమతులు ఇస్తూ దామగుండం అడవి విధ్వంసానికి సహకరిస్తున్నాయి. బలమైన రాజకీయ ఒత్తిడిలా లేకుంటే ఆర్థిక ప్యాకేజీల మహత్యమ మరి ఆయా శాఖ అధికారులకి తెలియాలి.ఇది 2010లో నిర్ణయమైనప్పటికీ పర్యావరణవేత్తలు శాస్త్రవేత్తల పోరాటంతో ఆగిపోయింది. మళ్లీ ఇప్పుడు తిరిగి కొనసాగించడం అంటే పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల హెచ్చరికలను లెక్కచేయక పోవడం అంటే ప్రకృతి విధ్వంసానికి ఒడిగట్టినట్లే. ఇంతటి వృక్ష సంపదను విధ్వంసం చేయడం వల్ల వికారాబాద్ కు వచ్చే లాభమేమిటి అంటే “0” కానీ నష్టమైతే ఉంది. వి ఎల్ ఎఫ్ నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణంతో దామగుండం నుండి ఎటు చూసినా 70 కిలోమీటర్లు రేడియేషన్ ప్రమాదం లో పడబోతుంది. ఇప్పటికే యూఎస్ లోని విచ్గన్ ఫారెస్ట్ విఎల్ఎఫ్ తో ధ్వంసం అయ్యింది. ఈ రేడియేషన్ ప్రభావాన్ని అంచనా వేసిన 11 రాష్ట్రాలు వి ఎల్ ఎఫ్ ప్రాజెక్టును నిరాకరించాయి. దేశంలో 106255 నిరుపయోగంగా ఉన్న భూములు ఈ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి అనువైనవి గా ఉన్నాయి. ఉదాహ: కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లాలో బంగారం జనుల మైనింగ్ జరిగినటువంటి ప్రాంతం లాంటి అనువైన స్థలాలు చాలా అని ఉన్నాయి. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని పరిగిలో ఏర్పాటుకు ప్రభుత్వం సాగతిస్తున్నది ముఖ్యంగా అప్పుడు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న రామ్మోహన్ రెడ్డి ఈ అడవి విధ్వంసానికి కంకణ బద్ధులై ఉన్నారు. కారణం స్వలాభమా లేదా ప్రాంత అభివృద్ధి కోసమా అని చూసినట్లయితే నేవీలో అడపాదడపాక ఉద్యోగాలు ఇవ్వడానికి కుదరదు నేవీ రిక్రూట్మెంట్ కు ఒక విధానము ఉంటుంది ఆ పద్ధతుల ప్రకారం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం కుదరదు. విఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ రావడం వల్ల అభివృద్ధి జరుగుతుంది ప్రపంచం అంతా ఇటు చూస్తుంది అని చెప్తున్నారు. కానీ వి ఎల్ ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఇక్కడ ఉన్న ప్రజలు రేడియేషన్ కారణంగా తట్ట, బుట్టా సర్దుకొని పోయే పరిస్థితి రావచ్చు అని ప్రపంచమంత దామగుండాన్ని జాలిగా చూస్తుంది. వి ఎల్ ఎఫ్ రాడార్ స్టేషన్ తో ఈ ప్రాంతానికి ఎలాంటి ఉపయోగం లేనప్పుడు 12 లక్షల చెట్లను నరకడం వల్ల ఎమ్మెల్యే కి డ్రీమ్ ప్రాజెక్టు ఎట్లా అయితది. ఈ స్టేషన్ రావడంతో ఎమ్మెల్యే అభివృద్ధి చెందుతారా? ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి చెందుతారా? అనేది శోచనీయమే.వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత చారిత్రక రూపాలు కనుమరుగయ్యేలా ఈసా, మూసి, కాగ్న నదుల జన్మస్థలం కృష్ణ ఉపనదులు ప్రమాదంలో పడబోతున్నాయి. హుస్సేన్ సాగర్ మనుగడ ప్రశ్నార్థకంగా మారబోతుంది. 2900( రెండు వేల తొమ్మిది వందల) ఎకరాలు అడివి,12 లక్షల వృక్షాలు పోవడంతో జిల్లాలో చారిత్రక రూపాలు కనుమరుగాడవడం తో పాటు బోర్లు బావులు ఎండిపోతాయి జిల్లాలో బలమైన నీటి వనరులు లేక పేద రైతులు వర్షాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు మధ్యతరగతి రైతులు కొంత ఆర్థికంగా అప్పులు చేసి బోర్లు బావులు ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు. దామగుండం అడవి ధ్వంసంతో బోర్లు బావులు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక యువత అతలాకుతలమైతున్న నిరుద్యోగ జిల్లాగా పేరున్న వికారాబాద్ జిల్లాలో ఎంతో కొంత వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను కూడా నీటి నిల్వలు లేకుండా చేసి నష్టాలపాలు చేయకూడదు.వికారాబాద్ జిల్లా మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణం కొరకు ఇచ్చినా అనుమతులు అన్నింటిని రద్దు చేయాలి. ఈ ప్రాజెక్టును దామగుండం అడవిలో ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం నుండి హామీ వచ్చేవరకు వికారాబాద్ జిల్లా ప్రజలు బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించవలసి ఉన్నది “ దామగుండంను ఈ గండం నుండి తప్పించకపోతే మనకు యమగండమే “ కాబట్టి వికారాబాద్ జిల్లా ప్రస్తుత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,రాజకీయ నాయకులు, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, కార్మిక, రైతు, మహిళ, పాత్రికేయ, ఉద్యోగ, వైద్య, న్యాయ, మానవ హక్కుల సంఘాల నాయకులారా గొంతెత్తి ప్రశ్నించకుంటే ప్రమాదాన్ని చవిచూడాల్సిందే మనమే.దామగుండం అడవి విధ్వంసాన్ని ఆపడంలో న్యాయపరంగా వరల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972, ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1927, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986, పిసా యాక్ట్ 1996 లు మనకు తోడ్పడతాయి. దేశంలో ఇప్పటికే సేవ్ దామగుండం అని నినదిస్తూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిరసనలు ప్రారంభమైనాయి. దేశ విదేశాల్లో కూడా పర్యావరణ వేత్తలు మద్దతు ప్రకటిస్తున్నారు కానీ స్థానికంగా మనం కదలక పోవడం వల్ల ప్రభుత్వం వేగాన్ని పెంచుతుంది.కాబట్టి వికారాబాద్ జిల్లా ప్రజల ఉగ్రరూపాన్ని ప్రదర్శించాలి ఉత్తరప్రదేశ్లో 1973లో అప్పటి ప్రభుత్వం 300 చెట్లను నరికేందుకు అనుమతి ఇస్తే చెట్లతో పాటు మమ్మల్ని నరకండి అని పోరాడిన అడవి సత్యాగ్రహం అయినటువంటి చిప్కో ఉద్యమస్ఫూర్తితో పోరాడుదాం! దామగుండం అడవిని 12 లక్షల చెట్లను కాపాడుకుందాం!!

# ఎల్లమ్మ సన్నిధిలో పూజలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 09:నాగుల పంచమి, శ్రావణ మాస తొలి శుక్రవారం ను పురస్కరించుకొని పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అదేవిదంగా పుట్టలో పాలు పోసి తమ కుటుంబాలను చల్లగా చూడాలని నాగదేవతను వేడుకున్నారు. శుక్రవారం రోజున ఆలయాలన్ని భక్తులతో కళకళలాడాయి.

# ఆరోగ్యం

## పిజ్జాలు, బర్గర్లు తింటున్నారా?



కొంతమంది ఇంట్లో భోజనం తక్కువ. బయట జంగ్ ఫుడ్ తినడం ఎక్కువ. అందులో మరీ ముఖ్యంగా పిజ్జాలు, బర్గర్లు తింటూ ఎంజాయ్ చేస్తుంటారు. ఈ ఫుడ్ తోనే మొత్తం కడుపు నింపుకుంటారు.. ఇంట్లో మంచి ఆహారాన్ని వదిలేసి మరీ ఇలాంటి ఆహారాలను తినేవారి సంఖ్య ఎక్కువ అవుతుంది. పానీపూరీలు, చాట్ లు, పఫ్స్, కేకులు అంటూ ఇంట్లో నుంచి కాలు బయటపెడితే అందులోనూ ఫ్రెండ్స్ కలిస్తే ఇక కడుపుకు కుస్తీనే అన్న విధంగా ఉంటుంది. బిర్యానీల గురించి పక్కన పెడితే పిజ్జా బర్గర్ల ఫ్యాన్స్ కూడా విపరీతంగా పెరుగుతున్నారు. ఆరోగ్యం గురించి ఆలోచించకుండా మరీ ఇలాంటి ఫుడ్ ను ఎక్కువ తింటున్నారు. అయితే ప్రతిరోజు పిజ్జాలు, బర్గర్లు తింటే మీరు ఫుల్ రిస్క్ లో ఉన్నట్టే అంటున్నారు నిపుణులు. పిజ్జాలు, బర్గర్లు బాగా టేస్టీ బాగుంటుంది కాబట్టి వీటికి ఫ్యాన్స్ ఎక్కువ. అయితే టేస్టీగా ఉన్నాయని ప్రతి ఒక్క పదార్థాన్ని తింటే కచ్చితంగా అనారోగ్య బారిన పడాల్సిందే. వీటిలో అధికంగా కొవ్వులు, చక్కెర స్థాయిలు ఉంటాయి. వీటి కారణంగా హార్మోన్ల అసమతుల్యత చోటు చేసుకుంటుంది అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు పిజ్జాలు బర్గర్లు తినే వాళ్ళల్లో ఆరోగ్యపరంగా చాలా మార్పులు వస్తాయట. అంతేకాదు శరీరం పైన తీవ్ర ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. బర్గర్లు తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. ఒకేసారి ఎక్కువ క్యాలరీలు ఉత్పత్తి జరిగి శరీరంలోని కణాల పైన ఆక్సీకరణ ఒత్తిడిని పెంచుతాయి. అందుకే ఈ పిజ్జాలు, బర్గర్లకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అంటున్నారు నిపుణులు. బర్గర్ తినే వాళ్ళల్లో ఊబకాయం వస్తుందట. చాలామంది బర్గర్లలో రెడ్ మీట్ పెట్టి అమ్ముతూ ఉంటారు. దీన్ని తినడం వల్ల సంతృప్త కొవ్వులు శరీరంలో అధికంగా చేరుతాయి. దీంతో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇలా పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లిపో ప్రోటీన్స్ స్థాయిలను పెంచుతుంది. చిన్న వయసులోనే గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నాయి ఈ జంక్ ఫుడ్ లు. బర్గర్లు, పిజ్జాలు తినేవాళ్ళల్లో ఇన్సులిన్ నిరోధకత జరుగుతుంది. దీంతో వీరికి డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఇక తరచుగా పిజ్జాలు బర్గర్లు తినే అమ్మాయిలలో చిన్న వయసులోనే పీరియడ్స్ వస్తుందట. మరికొందరిలో ఒబెసిటీ సమస్య తలెత్తుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. పిజ్జాలు, బర్గర్లు వంటి జంక్ ఫుడ్స్ అలవాట్ల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతుంది. అంతేకాదు హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి ఈస్ట్రోజన్ స్థాయిలు పెరుగుతాయి. ప్రతిరోజు పిజ్జాలు, బర్గర్లు తినేవారిలో అధిక రక్తపోటు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. దీంతో బీపీ టాబ్లెట్లను రోజు వాడాల్సి వస్తుంది. దీర్ఘకాలంలో పిజ్జాలు, బర్గర్లు తినేవారి మూత్రపిండాలలో రాళ్లు కూడా వస్తాయట. ఇక ఎన్నో రకాల వ్యాధులకు ఇవి కారణంగా మారుతాయి అని హెచ్చరిస్తున్నారు.



## ప్లాస్టిక్ బాటిళ్లలోని నీరు తాగితే రక్తపోటే!

మన గ్రహం అనేక విషయాల వల్ల కలుషితమైంది. వాటిలో ఒకటి మైక్రోప్లాస్టిక్స్. మన ఆహారం, నీటి సరఫరాలో ఎక్కువ భాగం కనిపించని ప్లాస్టిక్ చిన్న కణాలు ఉన్నాయి. ఇవి మానవులకు అత్యంత హానికరమైన పదార్థాలలో ఒకటిగా పేర్కొనబడ్డాయి. ఇది మన ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇకపోతే తాజాగా, మైక్రోప్లాస్టిక్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. ప్లాస్టిక్ సీసాల నుండి తాగడం ద్వారా మైక్రోప్లాస్టిక్‌లు రక్తప్రవాహంలోకి ప్రవేశించడం వల్ల రక్తపోటు పెరుగుతుందని కనుగొన్నారు. ఇవి గుండె ఆరోగ్యం, హార్మోన్ అసమతుల్యత, క్యాన్సర్ లాంటి సమస్యలతో ముడిపడి ఉన్నాయి. ఈ కొత్త అధ్యయనాన్ని ఆస్ట్రియాలోని డానుబే ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో మెడిసిన్ విభాగం నిర్వహించింది. దీన్ని మైక్రోప్లాస్టిక్స్ జర్నల్ లో ప్రచురించబడింది . పరిశోధకుల బృందం ప్లాస్టిక్ సీసాలో నీటిని తాగే వారిని., తాగని వారి రక్తపోటు విషయంపై పరిశోధనలు చేసినప్పుడు ఈ విషయాన్నీ కనుగొన్నారు. ఇక ఈ పరిశోధనల సమయంలో అద్భుతమైన పోకడలు గమనించబడ్డాయి. అధ్యయనం ఫలితాలు మొదటిసారిగా, ప్లాస్టిక్ వాడకం తగ్గింపు రక్తపోటును తగ్గించగలదని సూచిస్తున్నాయి. బహుశా రక్తప్రవాహంలో ప్లాస్టిక్ కణాల పరిమాణం తగ్గడం వల్ల కావచ్చు అని బృందం అధ్యయనంలో రాసింది. ప్లాస్టిక్ వినియోగం తగ్గడంతో రక్తపోటు తగ్గుతుందని కనుగొన్న వాటి ఆధారంగా, రక్తప్రవాహంలో ఉన్న ప్లాస్టిక్ కణాలు అధిక రక్తపోటుకు దోహదం చేస్తాయని మేము ఊహిస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ బాటిళ్లలో ప్యాక్ చేసిన పానీయాలకు దూరంగా ఉండాలని వారు తేల్చారు. కొన్ని సంవత్సరాల క్రితం, శాస్త్రవేత్తలు సీసాలలో ప్యాక్ చేసిన ద్రవాల ద్వారా ప్రతి వారం 5 గ్రాముల మైక్రోప్లాస్టిక్‌లు మానవుల రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తున్నాయని కనుగొన్నారు. మైక్రోప్లాస్టిక్‌లు శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి వివరించిన మార్గాలలో పంపు నీటిని మరిగించడం, ఫిల్టర్ చేయడం లాంటి చేయడం వల్ల మైక్రోప్లాస్టిక్స్ (నానోప్లాస్టిక్స్) ఉనికిని దాదాపు 90 శాతం తగ్గించగలవు అని నిర్ధారణ చేసారు.

## వర్షాకాలంలో మొక్కజొన్న లాగిచేస్తున్నారా.?



ప్రస్తుతం వర్షాకాలం సమయంలో బాగా అందుబాటులో దొరికే వాటిలో చాలామంది ప్రజలు మొక్కజొన్నతో సహా వివిధ రకాల రుచికరమైన ఆహారాలను ఆస్వాదించడానికి ప్రయత్నిస్తుంటారు. కార్న్ అని కూడా పిలువబడే ఈ మొక్కజొన్న, ప్రపంచవ్యాప్తంగా అనేక ఆహారాలలో ప్రధానమైనది. అంతేకాదు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వర్షాకాలంలో మీ ఆహారంలో మొక్కజొన్నను చేర్చడం వల్ల మీ ఆరోగ్యానికి ఎందుకు ప్రయోజనకరంగా ఉంటుందో అనేక కారణాలను ఒకసారి చూద్దాం. పోషకాలు పుష్కలంగా: జొన్నలో విటమిన్లు ఎ, బి, ఇ వంటి ముఖ్యమైన పోషకాలు, అలాగే మెగ్నీషియం ఇంకా పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యం కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అధిక ఫైబర్: మొక్కజొన్న డైటరీ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, ఇంకా మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా కొన్ని దీర్ఘకాలిక వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గుండె ఆరోగ్యానికి మంచిది: క్రమం తప్పకుండా మొక్కజొన్న తినడం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. మొక్కజొన్నలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె, రక్త నాళాలను రక్షించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: మొక్కజొన్నలో బీటా కెరోటిన్, విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల నుండి శరీరాన్ని రక్షించడానికి సహాయపడతాయి. మీ ఆహారంలో మొక్కజొన్నను చేర్చడం వర్షాకాలంలో మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడానికి: పిండి పదార్థాలతో కూడిన కూరగాయలగా ప్రసిద్ధి చెందినప్పటికీ, మొక్కజొన్నను మితంగా తినేటప్పుడు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మొక్కజొన్న లోని ఫైబర్ కంటెంట్ మీకు ఎక్కువసేపు కడుపు నిండుగా అనిపించడానికి సహాయపడుతుంది. అతిగా తినే అవకాశాలను తగ్గిస్తుంది.

## ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీళ్లు తాగుతున్నారా..



ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో నీళ్లు తాగాలని పెద్దల చెప్పడం మీరు వినే ఉంటారు. అయితే ఇలా ఎందుకు చేయాలో తెలుసా? ఇది చాలా మంచి అలవాటు. ఖాళీ కడుపుతో నీటిని తాగడం ద్వారా రోజును ప్రారంభించడం వల్ల కలిగే ప్రయోజనాలను మీరు నమ్మలేరు. ఇలా చేస్తే రోగనిరోధక శక్తి మెరుగుపడడమే కాకుండా అనేక వ్యాధుల నుంచి ఈ అలవాటు మిమ్మల్ని రక్షిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. జీవక్రియ కూడా పెరుగుతుంది. మొటిమలు, మచ్చలు, ముడతలు వంటి సమస్యలను తొలగించడంలో కూడా సాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు తాగితే బరువు తగ్గే వీలుంది. ఉదయాన్నే టీ లేదా కాఫీ తాగే అలవాటును మార్చుకుని నీళ్లు తాగితే చాలా ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీకడుపుతో ఉదయం నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీటిని తీసుకుంటే సులభంగా బరువు తగ్గొచ్చు. వేడి నీటిలో నిమ్మరసం, తేనెను కొంచెం కలిపి తాగొచ్చు. ఇలా చేస్తే శరీరంలో ఉండే కొవ్వు వేగంగా తగ్గుతుంది. గోరు వెచ్చని నీటిని తాగితే జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగిస్తుంది. మీరు తరచుగా గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ఇలా ఉదయాన్నే గోరువెచ్చని నీటిని తాగాలి. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం వల్ల శరీరం మాత్రమే కాకుండా చర్మం కూడా హైడ్రేట్‌గా ఉంటుంది. ఇది మెరిసే చర్మాన్ని అందించడంలో మీకు సహాయపడుతుంది, ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది కాబట్టి. ఇది మొటిమలు, ముఖంపై మచ్చల నుంచి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల జీర్ణక్రియ ప్రక్రియ మెరుగుపడుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మలినాలు సులభంగా తొలగిపోతాయి. ఇతర వ్యక్తులతో పోలిస్తే ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నీరు త్రాగే వారిలో కిడ్నీలో రాళ్ల సమస్యలు తక్కువగా కనిపిస్తాయి. గోరువెచ్చని నీటితో రోజు ప్రారంభించడం వల్ల రోజంతా ఎనర్జిటిక్ గా ఉంటారు. ఇది శరీరాన్ని ఎక్కువసేపు హైడ్రేట్‌గా ఉంచుతుంది. రాత్రిపూట నీరు త్రాగకుండా ఉండే గ్యాప్‌ను కూడా కవర్ చేస్తుంది. అయితే నీరు త్రాగిన తర్వాత కనీసం అరగంట వరకు ఏమీ తినకూడదు. తాగకూడదు.

## కోడిగుడ్డు ఎంత సేపు ఉడక బెట్టాలి..?




నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరికీ కూడా ఆరోగ్యం గురించి పట్టించుకునే సమయమే లేకుండా పోయింది అన్న విషయం తెలిసిందే. డబ్బు సంపాదించాలనే ఆశ తప్ప ఇక ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలి అని ఎవరు ఆలోచించడం లేదు. చివరికి ఎన్నో అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకొని.. ఇక సంపాదించిన డబ్బులు మొత్తాన్ని కూడా హాస్పిటల్లో ఖర్చులకు పెడుతూ ఉండడం చూస్తూ ఉన్నాం అని చెప్పాలి. అయితే ఈ మధ్యకాలంలో కొంతమంది ఆరోగ్యం పై కాస్త శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇలా ఆరోగ్యం గురించి పట్టించుకునే ప్రతి ఒక్కరు కూడా ప్రతి రోజు గుడ్డును తినడం చేస్తూ ఉంటారని విషయం తెలిసిందే. అయితే చిన్నలు పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా రోజు ఒక గుడ్డును తీసుకోవడం కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలను తొలగించవచ్చు అని నిపుణులు కూడా సూచిస్తూ ఉంటారు. అయితే కోడిగుడ్డులో ఎన్నో పోషకాలు ఉంటాయని.. అందుకే ప్రతి ఒక్కరు కూడా గుడ్లు తప్పకుండా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని చెబుతూ ఉంటారు నిపుణులు. మరి ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కోడిగుడ్డు ఎంతో మేలు చేస్తుంది అని అంటూ ఉంటారు. కాగా ఎంతోమంది ఇలా కోడిగుడ్డు తింటూ ఉంటారు. కానీ ఆ కోడి గుడ్డును ఎంతసేపు ఉడకబెడితే మంచిది విషయంపై మాత్రం పెద్దగా అవగాహనతో ఉండరు. దీంతో కొంతమంది తక్కువ సమయం మాత్రమే కోడిగుడ్లను ఉడకబెట్టడం లాంటివి చేస్తూ ఉంటారు. అయితే దీనిపై నిపుణులు ఏమంటున్నారంటే.. కోడి గుడ్డును రెండు మూడు నిమిషాలు ఉడకబెట్టి తినడం వల్ల ప్రయోజనం ఉండదు అంటూ చెబుతున్నారు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం రోజుకు ఒక గుడ్డు తీసుకుంటే సరిపోతుంది. డయాబెటిస్ రోగులు అధిక కొలెస్ట్రాల్ ఉన్నట్లయితే ఒకటి కంటే ఎక్కువ గుడ్లు తినొచ్చట. అయితే కోడిగుడ్లు 12 నుంచి 15 నిమిషాల పాటు వేడి నీటిలో ఉడికించాలి. అలా ఉడకబెట్టిన తర్వాతే గుడ్లు తింటే మంచిది అని చెబుతున్నారు. తక్కువసేపు ఉడకపెడితే అటు గుడ్డులో ఉండే పచ్చ తెల్ల సొనా బాయిల్ అవ్వదు అంటున్నారు నిపుణులు.

## సోడాతో ఆల్కహాల్ తాగేవారు వీటి గురించి తప్పక తెలుసుకోవాలి

ఆల్కహాల్ శరీరానికి మంచిది కాదని నిపుణులు పరిశోధనలు చేసి వెల్లడించారు. అయినా కూడా దీన్ని వినియోగించే వారి సంఖ్య పెరుగుతుంది తప్ప అసలు తగ్గడం లేదు. కొందరు సోడాతో ఆల్కహాల్ తాగుతుంటారు కానీ, ఇది మంచిదో? కాదో కూడా తెలుసుకోరు. సోడాతో ఆల్కహాల్ తాగితే ఏం జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. చాలా మంది మద్యం సేవించేటప్పుడు వాటర్ కంటే సోడానే ఎక్కువ తీసుకుంటారు. అయితే, ఇది అంత మంచి పద్ధతి కాదని నిపుణుల చెబుతున్నారు. సోడాతో మందు తాగేవారు వెంటనే తూలి పడిపోతున్నారని అధ్యయనాలు తెలిపాయి. ఎందుకంటే వీటిలో ఫాస్ఫోరిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్, కార్బోనేటేడ్ వాటర్, కెఫిన్ వంటి పదార్థాలు కలుస్తాయి. ఇది అధికంగా తీసుకోవడం వలన మధుమేహం, గుండె పోటు వంటి సమస్యలు వచ్చే అవకాశం వచ్చింది. మద్యం సేవించేటప్పుడు సోడా కంటే మంచి నీరు కలపడం చాలా మంచిది. దీనిలో గోరువెచ్చ నీరైతే ఎలాంటి సమస్యలు ఉండవు. ఎందుకంటే ఈ వాటర్ పోయడం వల్ల ఆల్కహాల్ లెవెల్ తగ్గిపోతుంది. ఫలితంగా దాని తీవ్రత కూడా తగ్గిపోతుంది. అలాగే హ్యాంగోవర్ వంటి సమస్యలు రాకుండా చేస్తుంది.

## లవంగం నీటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..



మనం చేసే వంటకాలలో లవంగాలను ఉపయోగిస్తుంటాము. ఎందుకంటే వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. దీని వలన చిగుళ్ల సమస్య, దగ్గు, జలుబు వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. అయితే, లవంగం నీటిని తాగడం వలన మన శరీరానికి కలిగే ప్రయోజనాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.. లవంగం నీటిని తాగడం వల్ల బ్లడ్ లో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తుంది. వీటిని రోజూ తీసుకోవడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పంటినొప్పితో ఇబ్బంది పడే వారికి ఇది మంచి మెడిసిన్ లా పని చేస్తుంది. మధ్యాహ్న భోజనం తర్వాత ఈ నీటిని తాగడం వల్ల గ్యాస్ వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. అలాగే జీర్ణక్రియ పని తీరును కూడా మెరుగుపరుస్తుంది. భోజనం చేసిన రెండు గంటలు లవంగం టి తీసుకోవడం వలన మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసనతో మాట్లాడలేక ఇబ్బంది పడేవారు వారం రోజుల పాటు నాలుగు లవంగాలు నములుతూ ఉండండి. ఇలా చేయడం వలన కొంత కాలానికి మొత్తానికి ఉపశమనం కలుగుతుంది.

## బిజినెస్

# 6.5 శాతం వద్దే రెపోరేటు

### ఒక ఛార్జింగ్.. 502-585 కి.మీ. ప్రయాణం



**ముంబయి:** టాటా మోటార్స్, మధ్య స్థాయి విద్యుత్ ఎస్‌యూవీ కర్వ్.ఈవీని విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.17.49 లక్షలు. ఇది 45 కిలోవాట్ బ్యాటరీతో రూపొందింది. ఒకసారి ఛార్జింగ్‌తో 502 కి.మీ. ప్రయాణించొచ్చు. 55 కిలోవాట్ బ్యాటరీతో రూపొందిన కర్వ్ ఈవీ.. ఒకసారి ఛార్జింగ్‌తో 585 కి.మీ. ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. దీని ధర ప్రకటించాల్సి ఉంది. అడ్వాన్స్‌డ్ ప్యూర్ ఈవీ ఆర్కిటెక్చర్ - యాక్టి.ఈవీతో తయారైన రెండో కారు కర్వ్.ఈవీ. అత్యధిక పోటీ ఉన్న మధ్య స్థాయి ఎస్‌యూవీ ఈవీ విభాగంలోకి ఈ మోడల్‌తో టాటా మోటార్స్ అరంగేట్రం చేసింది. 'విద్యుత్ వాహన విభాగం దీర్ఘకాలానికి బాగుంటుందని నమ్మకంగా ఉన్నాం. ఇటీవల విద్యుత్తు కార్ల విక్రయాలు కొంత మేర తగ్గడం అనేది స్వల్పకాల సమస్యే. ప్రయాణికుల వాహన (పీవీ) విక్రయాలపై ఒత్తిడి ఉన్నట్లే ఈవీ పరిశ్రమపైనా ఉంది. అయితే కొత్త కార్ల కోసం విచారణలు, బుకింగ్‌లు బాగున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో లక్ష విద్యుత్ వాహనాలను విక్రయించాలనే లక్ష్యంతో ఉన్నామ'ని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ ఎండీ శైలేష్ చంద్ర వెల్లడించారు.

### వ్యాపారంలో తదుపరి స్థాయి వృద్ధికి రిలయన్స్ రెడీ!



వ్యాపార వృద్ధి పథంలో తదుపరి స్థాయికి ఎగబాకేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) సంసిద్ధంగా ఉందని కంపెనీ చైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. ప్రపంచం ఒడుదొడుకులు, అనిశ్చితుల్లో కొట్టుమిట్టాడుతుండగా.. భారత్ సుస్థిరత, శ్రేయస్సు దీపస్తంభంగా ప్రకాశిస్తోందని కంపెనీ వార్షిక నివేదికలో అంబానీ పేర్కొన్నారు. ఆర్ఐఎల్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీ. స్టాక్ మార్కెట్లో అత్యధిక వెయిటేజీ ఉన్న కంపెనీ షేరు కూడా. సంప్రదాయ ఆయిల్ అండ్ కెమికల్స్ వ్యాపారం నుంచి టెలికాం, రిటైల్, మీడియా, తాజాగా ఆర్థిక సేవల్లోకీ ప్రవేశించింది. ఇక హరిత ఇంధన రంగంలో భారీ అరంగేట్రానికి బాటలు వేసుకుంటోంది. భారత రిటైల్ మార్కెట్ ప్రపంచంలో అత్యం త వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటని ఆర్ఐఎల్ పేర్కొంది. 2027 నాటికి దేశీయ రిటైల్ మార్కెట్ 1.4 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.118 లక్షల కోట్లు)కు చేరుకోవచ్చని అంచనా వే సింది. 2030 నాటికి మూడో అతిపెద్ద రిటైల్ మార్కెట్‌గా అవతరించనుందని అంటోంది. ముకేశ్ అంబానీ రిలయన్స్ నుంచి వరుసగా నాలుగో ఏడాదీ రూపాయి వేతనం కూడా తీసుకోలేదు. కరోనా సంక్షోభ సమయంలో కంపెనీ వ్యయాలను తగ్గించేందుకు ఆయన తన జీతాన్ని పూర్తిగా వదులుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో నమోదైన మొత్తం డేటా ట్రాఫిక్‌లో రిలయన్స్ జియో వాటా 60 శాతానికి పెరిగిందని ఆర్ఐఎల్ వెల్లడించింది. అందరికీ అందుబాటు ధరలో, వేగవంతమైన 4జీ సేవల ద్వారా భారత్‌ను జియో 'డేటా డార్క్' నుంచి 'డేటా సంపన్న' దేశంగా మార్చిందని అంబానీ పేర్కొన్నారు.




ముంబయి: విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక రేట్లను యథాతథంగా కొనసాగించింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు దీన్ని అలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది తొమ్మిదోసారి. మార్కెట్ అంచనాలు, ఆర్‌బీఐ విధానాలకు మధ్య సయోధ్య కుదురుతోంది. ఏప్రిల్ - మేలో స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. ఆహార పదార్థాల ధరలు పెరగడమే దీనికి కారణం.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విస్తరణ అసమతుల్యంగా ఉంది. కొన్ని కేంద్ర బ్యాంకులు ఇంకా కఠిన విధానాలను కొనసాగిస్తున్నాయి. పెరుగుతున్న అప్పులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సవాల్‌గా మారాయి. భారత సేవా రంగ కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. బ్యాంకు రుణాల విస్తరణ నేపథ్యంలో ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడులు ఊపందుకుంటున్నాయి. బ్యాంకులు, కార్పొరేట్ల బ్యాలెన్స్ షీట్లు ఆరోగ్యకరంగా ఉన్నాయి. ప్రభుత్వం మూలధనం వ్యయాలపై దృష్టి సారిస్తోంది. ఈనేపథ్యంలో పెట్టుబడి అవకాశాలు ఆశాజనకంగా ఉన్నాయి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. నైరుతి రుతుపవనాల వల్ల ఆహార ద్రవ్యోల్బణం దిగొస్తుందని ఆశాభావం. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5 శాతంగా అంచనా. రెండో త్రైమాసికంలో 4.4%, మూడో త్రైమాసికంలో 4.7%, నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండే అవకాశం. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ పరిమిత శ్రేణిలోనే కదలాడుతోంది. ఆగస్టు రెండు నాటికి భారత విదేశీ మారక నిల్వలు 675 బిలియన్ డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. దీంతో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కుటుంబాల పొదుపులను ఆకర్షించడంపై బ్యాంకులు దృష్టి సారించాలి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధి.

# మార్కెట్లోకి లాంచ్ అయిన టాటా పంచ్ ఈవీ



ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ టాటా మోటార్స్ ఆగస్టు 7న అధికారికంగా కర్వ్ ఈవీని విడుదల చేసింది. మరి తాజాగా విడుదల చేసిన ఈ టాటా మోటార్ కర్వ్ ఈవీ ధర, ఫీచర్స్ విషయానికి వస్తే.. టాటా మోటార్స్ కర్వ్ ఈవీని రూ .17.49 లక్షలు ప్రారంభ ధరతో లాంచ్ చేసింది. టాటా కర్వ్ హైఎండ్ లాంగ్ రేంజ్ వేరియంట్ ధర రూ.21.99 లక్షలుగా నిర్ణయించారు. ఈ కొత్త కూపే ఎస్ యూవీని ఆగస్టు 12, 2024 నుండి బుకింగ్ చేసుకోవచ్చు. మిడ్ సైజ్ ఎస్ యూవీ సెగ్మెంట్ లో పాపులర్ టాటా నెక్సాన్ ఈవీ కారుని మించి ఉన్న కర్వ్, హ్యుందాయ్ క్రెటా, మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా వంటి మోడళ్లకు పోటీగా టాటా కర్వ్ ఈవీని నిలపాలని టాటా మోటార్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొత్త చేరిక భారత మార్కెట్లో టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల లైనప్ ను మరింత మెరుగుపరుస్తుంది. కాగా టాటా మోటార్స్ కాంపాక్ట్ సి-సెగ్మెంట్ ఎస్ యూవీ విభాగంలో తన మొదటి ఆఫర్ గా కర్వ్ ను విడుదల చేసింది. ఇది వ్యూహాత్మకంగా నెక్సాన్, హారియర్ మోడళ్ల మధ్య ఉంటుంది. టాటా మోటార్స్ దాదాపు 8 ఏళ్ళ తర్వాత సరికొత్త కారును భారత మార్కెట్లోకి విడుదల చేసింది. టాటా మోటార్స్ షేరు ధర ఆగస్టు 7 ఉదయం 11:49 గంటలకు బిఎస్ఇలో 0.57 శాతం పెరిగి రూ .1,019.45 వద్ద ట్రేడ్ అయింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,38,948.94 కోట్లుగా ఉంది. కాగా ఈ కర్వ్ ఈవీ ఒక విలక్షణమైన డిజైన్ తో మార్కెట్లోకి వస్తోంది. ఇది దాని కూపే లాంటి సిల్హౌట్ ను పెంచే స్లోయింగ్ రూఫ్ లైన్ ను కలిగి ఉంటుంది. ఫ్రంట్ ఫాసియాలో కనెక్టెడ్ ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్ స్ట్రిప్ ఉంది. కొన్ని డిజైన్ అంశాలను టాటా నెక్సాన్ నుంచి తీసుకున్నారు. కర్వ్ 18 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఫ్లష్ ఫిట్టింగ్ డోర్ హ్యాండిల్స్ తో వచ్చింది. అలాగే ఇందులో 18 అంగుళాల అలాయ్ వీల్స్, 190 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్, 450 ఎంఎం వాటర్ వేడింగ్ డెప్త్ ఉన్నాయి. ఈ వాహనం సమతుల్య 50:50 బరువు పంపిణీని అందిస్తుంది. 500 లీటర్ల బూట్ స్పేస్ ను కూడా అందిస్తుంది. టాటా కర్వ్ ఈవీ 1.2 సీ ఛార్జింగ్ రేటును కలిగి ఉంటుంది. ఇది కేవలం 15 నిమిషాల ఛార్జింగ్ తో 150 కిలోమీటర్ల పరిధిని చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది.

# టీమిండియా ఘోర ఓటమికి.. మూడు ప్రధాన కారణాలు ఇవే?

## స్పోర్ట్స్



ఈ మధ్యకాలంలో ఫార్మట్ తో సంబంధం లేకుండా టీం ఇండియా ఎంత అత్యుత్తమమైన ప్రదర్శన చేస్తూ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యర్థి ఎవరైనా సరే లెక్కచేయకుండా పూర్తిస్థాయి ఆదిపత్యాన్ని చాలాయిస్తుంది. అలాంటి టీమిండియా ఇక శ్రీలంక పర్యటనలో భాగంగా జరిగిన వన్డే సిరీస్ లో మాత్రం చెత్త ప్రదర్శన చేసింది. ఇక ఈ మధ్యకాలంలో టీమిండియా చేసిన అత్యంత చెత్త ప్రదర్శన ఇదే కావడం గమనార్హం. కనీసం ఒక్క మ్యాచ్లో కూడా గెలవకుండా మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ ను కోల్పోయింది టీమిండియా. అయితే గెలిచే మ్యాచ్లలో కూడా ఓడిపోయి చివరికి తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటుంది అన్న విషయం తెలిసిందే. మరి ముఖ్యంగా చివరి వన్డే మ్యాచ్లో అటు భారత జట్టు ఎక్కడ శ్రీలంకకు పోటీ ఇవ్వలేక 110 పరుగుల తేడాతో దారుణ ఓటమిని చవిచూడటం అటు భారత అభిమానులను మరింత నిరాశకు గురిచేసింది. ఈ ఓటమిని అస్సలు జీర్ణించుకోలేకపోతున్నారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే టీమ్ ఇండియా ఓటమికి గల మూడు ప్రధాన కారణాలు ఇవే అంటూ ఒక వార్త వైరల్ గా మారిపోయింది. బ్యాటింగ్ వైఫల్యం : భారత జట్టులో ఎన్నడు లేనంతగా బ్యాటింగ్ వైఫల్యం కొనసాగింది. ఏ ఒక్కరు కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. కెప్టెన్ హిట్ మ్యాన్ 20 బంతుల 35 పరుగులు తప్ప మిగతా వాళ్ళందరూ కూడా సింగిల్ డిజిట్ స్కోర్ కే పరిమితం అయ్యారు. ఆఖరిలో వాషింగ్టన్ సుందర్ పోరాడిన చివరికి ఉపయోగం లేకుండా పోయింది. సిరాజ్ : సిరాజ్ రూపంలో ఒకే స్పెషలిస్ట్ ఫేసర్ తో బలిలోకి దిగింది భారత జట్టు. అతను మాత్రం 9 ఓవర్లు వేసి 78 పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో జట్టులో క్వాలిటీ ఫేసర్ లేకపోవడమే జట్టు ఓటమిని శాసించింది అని చెప్పాలి. విరాట్ కోహ్లీ : ఈ సిరీస్ మొత్తం విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యాడు. తొలి రెండు మ్యాచ్ లలో దారుణంగా విఫలమైన.. ఇక మూడో వన్డేలో 20 పరుగులు చేసి లయ అందుకున్నట్లు కనిపించాడు. కానీ అంతలోనే చివరికి వికెట్ కోల్పోయాడు. కోహ్లీ లాంటి సీనియర్ ప్లేయర్ నిలకడగా ఆడాల్సింది పోయి విఫలం కావడంతో మిగతా ఆటగాళ్లకు ఆత్మవిశ్వాసం దెబ్బతిని త్వర త్వరగా అవుట్ అయ్యారు. ఇక ఈ మూడే అటు భారత ఓటమికి కారణమని చెప్పాలి.

### మాజీ ప్లేయర్ షాకింగ్ కామెంట్స్?



ప్రస్తుతం భారత జట్టు శ్రీలంక పర్యటనలో ఉంది అన్న విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో భాగంగా ప్రస్తుతం వరుసగా సిరీస్ లు ఆడుతూ అదరగొడుతుంది. అయితే సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన టీమిండియా టి20 సిరీస్ ను గెలుచుకుంది అని చెప్పాలి.ఇక ఇప్పుడు రోహిత్ శర్మ కెప్టెన్సీ లో వన్డే ఫార్మాట్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలోనే గత కొన్ని దశాబ్దాల నుంచి శ్రీలంకపై ఇండియా వన్డే ఫార్మాట్లో పూర్తి ఆధిపత్యం కొనసాగిస్తూ ఉండగా.. ఇక ఈసారి కూడా భారత జట్టుదే పైచేయి అని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని రీతిలో గెలవాల్సిన రెండు మ్యాచుల్లోనూ అటు టీమ్ ఇండియాకు చేదు అనుభవం ఎదురయింది అని చెప్పాలి. ఎందుకంటే అటు మొదటి ఎఖఎష్ట్ర లో ఒక్క పరుగు తేడాతో మ్యాచ్ టైగా ముగిసింది. దీంతో గెలవాల్సిన మ్యాచ్ ని గెలవలేకపోయింది. ఇక ఆ తర్వాత రెండు వన్డే మ్యాచ్లలో చెత్త ప్రదర్శన కారణంగా ఓటమిపాలు అయింది అని చెప్పాలి. దీంతో శ్రీలంకతో పోల్చి చూస్తే వెనకబడిపోయింది టీమిండియా. కాగా నేడు మూడో వన్డే మ్యాచ్ జరగబోతుంది. ఇక ఈ మ్యాచ్ లో భారత జట్టు గెలుస్తుందా లేదా అనే విషయంపై అందరిలో ఉత్కంఠ ఉంది అని చెప్పాలి. ఇలాంటి పరిస్థితుల మధ్య టీమిండియా మాజీ బౌలర్ ఆశిష్ నెహ్రా భారత జట్టులో సీనియర్ ప్లేయర్లుగా కొనసాగుతున్న రోహిత్ కోహ్లీల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శ్రీలంకతో జరుగుతున్న వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ రోహిత్ శర్మలు ఆడాల్సిన అవసరం లేదు అంటూ మాజీ బౌలర్ ఆశిష్ నెహ్రా అభిప్రాయం వ్యక్తం చేశాడు. యువ ఆటగాళ్లకు ఛాన్స్ ఇవ్వడానికి ఇది ఒక మంచి అవకాశం అంటూ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ రోహిత్ శర్మల గురించి అటు కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ కు తెలియనిది ఏముంది. అతను ఏమీ విదేశీ కోచ్ కాదు కదా.

### వన్డే సిరీస్ చేజారె..



27ఏళ్ల తర్వాత శ్రీలంకకు వన్డే సిరీస్ కొలంబో: శ్రీలంక జట్టు 27ఏళ్ల తర్వాత భారత్‌పై స్వదేశంలో వన్డే సిరీస్‌ను చేజిక్కించుకుంది. బుధవారం జరిగిన మూడో, చివరి వన్డేలో టీమిండియా 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 248పరుగులు చేయగా.. ఛేదనలో భారత్ 26.1ఓవర్లలో 138పరుగులకే కుప్పకూలింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను శ్రీలంక జట్టు 2-0తో చేజిక్కించుకోగా.. తొలి వన్డే టై అయ్యింది. శ్రీలంక ఓపెనర్లు అవిష్క ఫెర్నాండో(94), పథుమ్ నిశాంక(45)లు శ్రీలంకకు శుభారంభమిచ్చినా మిడిలార్డర్ చేతులెత్తేశారు. ఆఖర్లో కుశాల్ మెండిస్(59), కమిండ్ మెండిస్(23 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. దాంతో, శ్రీలంక పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. రియాన్ పరాగ్‌కు మూడు, సిరాజ్, అక్షర్, సుందర్, కుల్దీప్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. లంక నిర్దేశించిన 249 పరుగుల ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ(35), శుభ్‌మన్ గిల్(6)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. అవిష్క ఫెర్నాండో ఓపెనర్ గిల్‌ను బౌల్డ్ చేసి 37 పరుగుల వద్ద తొలి వికెట్ తీశాడు. ఆ తర్వాత దునిత్ వెల్లలాగే(5/27) స్పిన్ మాయ చేస్తూ హిట్‌మ్యాన్ వికెట్ తీసి లంకను పోటీలోకి తెచ్చాడు. దాంతో 53కే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను విరాట్ కోహ్లీ(20), పంత్‌లు ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, థీక్షణ బౌలింగ్‌లో పంత్ స్టంపౌట్ కాగా పవర్ ప్లేలో మూడు వికెట్లు కోల్పోయింది. తీక్షణ, ఛరితకు రెండేసి, ఫెర్నాండోకు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫెర్నాండోకు సిరీస్ వెల్లలగేకు లభించాయి.

# తెలంగాణ..ఫ్యూచర్ స్టేట్?

మొదటి పేజీ తరువాయి భాగం

కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో టెక్ యునికార్న్ సీఈఓలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు. 'మీ భవిష్యత్తును ఆవిష్కరించుకొండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు.

'ఇప్పటి వరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం.. ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉంది. మన దేశంలో రాష్టాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటినుంచి మన తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్ గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్?.. అని పిలుద్దాం..' అని సీఎం ప్రకటించారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన



వాతావరణం ఉందని మంత్రి డి.శ్రీధర్? బాబు అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యునికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు స్వయంగా హైదరాబాద్‌ను సందర్శించాలని మంత్రి ఆహ్వానించారు. అక్కడ పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని కోరారు.

# పాతబస్తీలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి భాగం

చేసిన మైనారిటీ డిక్లరేషన్‌లో చేసిన ప్రధాన హామీలలో ఒకటి. " అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో నిరుద్యోగిత రేటు 21% వద్ద ఉందని, 20 నుండి 24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారిలో 45%కి పెరిగిందని ఆయన సూచించారు.అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చన్నా రెడ్డి చైర్మన్‌గా, ఐఏఎస్ అధికారి ఖాదర్ అలీఖాన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా 1978 ఆగస్టు 15న సెట్విన్ స్థాపించబడిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అయితే టీడీపీ, బీఆర్ఎస్ హయాంలో ఈ సంస్థ నిర్లక్ష్యానికి గురైందని గత బిఆర్ఎస్ హయాంలో పాతబస్తీని నిర్లక్ష్యం చేశారని, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, సెట్విన్ చైర్మన్ కూడా ఏనాడూ ఒక్క సమావేశం నిర్వహించి దాని పని తీరును సమీక్షించలేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. పైగా కేసీఆర్ తన పదేళ్ల హయాంలో ఒక్కసారి కూడా పాతబస్తీని సందర్శించలేదన్నారు. పాతబస్తీ యువతలో నైపుణ్యాలను పెంపొందించడంలో SETWIN గణనీయమైన కృషి చేసిందని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు. అయితే టీడీపీ, బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురికావడంతో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. %బాజుబె×చీ% యొక్క లక్ష్యాలలో స్కూల్ మరియు కాలేజ్ డ్రాపౌట్‌లను నివారించడం, యువతను స్వావలంబనగా మార్చడం మరియు విద్యావంతులైన నిరుద్యోగ యువత, మహిళలు మరియు మైనారిటీ వర్గాలకు చెందిన శారీరక వికలాంగులకు ఉపాధి అవకాశాలను కల్పించడం వంటివి ఉన్నాయని ఆయన వివరించారు. "%బాజుబె×చీ% 1979లో రెండు శిక్షణా కేంద్రాలతో ప్రారంభమైంది మరియు 38 శిక్షణా కేంద్రాలు మరియు 22 ఫ్రాంచైజీ కేంద్రాలకు విస్తరించింది, 38 కోర్సులను అందిస్తోంది. ఇది 6,34,000 మంది అభ్యర్థులకు ఉద్యోగ ఆధారిత కోర్సుల్లో శిక్షణనిచ్చిందని మరియు 2,45,000 మంది అభ్యర్థులకు ప్లేస్‌మెంట్‌లను అందించిందని ఆయన అన్నారు. ప్రోగ్రామ్‌లు మరియు సర్టిఫికేషన్ కోర్సులు మరియు ఉపాధి అవకాశాలను అందించడానికి ప్లేస్‌మెంట్ సెల్ మరియు జాబ్ మేళాను స్థాపించారని, ఇవన్నీ కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని అన్నారు. అదే సమయంలో టీడీపీ, బీఆర్ఎస్ లు ఈ సంస్థలను నిర్లక్ష్యం చేశాయని హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సెట్విన్‌ను పునరుజ్జీవింపజేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కొత్త దృష్టి ఈ ధోరణిని తిప్పికొట్టడమే లక్ష్యంగా పెట్టుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో హైదరాబాద్ అభివృద్ధికి చారిత్రాత్మకంగా రూ.10,000 కోట్లు కేటాయించిందని, ఇందులో రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.1,525 కోట్లు, జీహెచ్ఎంసీకి రూ.3,065 కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి రూ. ప్రాజెక్ట్. అదనంగా, మెట్రోను విమానాశ్రయం (రూ. 100 కోట్లు), ఓఆర్ఆర్ (రూ. 200 కోట్లు), ఓల్డ్ సిటీలో మెట్రో రైలు (రూ. 500 కోట్లు), ఎంఎంటీఎస్ (రూ. 50 కోట్లు) వరకు విస్తరించేందుకు నిధులు కేటాయించారు. ఈ నిధులు ఖచ్చితంగా SETWIN మరియు QQSUDA సహా నగరంలోని అన్ని సంస్థలను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. సెట్విన్‌కు పునరుజ్జీవనం కల్పించేందుకు, పాతబస్తీలో సమానమైన వృద్ధిని సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు.

# గ్రామీణ ప్రాంతాల్లో శ్రామిక వర్గ ఉద్యమాలు బలోపేతం చేయడమే బుద్ధదేవ్ కు అర్పించే నివాళి.....



పీడిత ప్రజల పక్షపాతి బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నిస్వార్ధ ప్రజానేత బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శుక్రవారం కోల్కతాలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయం ముజ్ఫర్ అహ్మద్ భవన్ లో బుద్ధదేవ్ భౌతిక కాయానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ శ్రామిక ప్రజల శ్రేయస్సు కోసం బుద్ధదేవ్ తన యావజ్జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. యువజన నేతగా బెంగాల్ రాష్ట్రంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన బుద్ధదేవ్ గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం భూ పంపిణీ ద్వారానే సాధ్యమని భావించి అందుకు అనేక ఉద్యమాలను చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం ఏర్పడినాక ఆ ప్రభుత్వంలో అనేక సంవత్సరాలు మంత్రివర్గంలో పనిచేసిన బుద్ధదేవ్ పీడిత ప్రజల కీలక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. దళితులు, బలహీనవర్గాలు, మైనారిటీలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందించారన్నారు. వ్యవసాయ కార్మికులకు భూ పంపిణీ, కౌలు దారులకు రక్షణ చట్టం, వేతనాలు, సామాజిక సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. బెంగాల్లో గ్రామీణ పేదలను కరువు కాటకాల నుండి కాపాడేందుకు ఆ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు దోహదపడ్డాయని అన్నారు.అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపిన బుద్ధదేవ్ 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కూడా ఎటువంటి ఆడంబరాలకు పోలేదని తెలిపారు. తన భార్య జీతం ద్వారానే సాధారణ జీవితాన్ని గడిపారని తెలిపారు. జీవితాంతం ప్రజల కోసం పనిచేసిన ఆయన మరణాంతరం కూడా తన దేహాన్ని వైద్య పరీక్షలకు దానం చేయాలని ముందుగానే నిర్ణయించుకోవటం గర్వనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్రామిక వర్గ ఉద్యమాలను ఉదృతం చేయటం ద్వారానే బుద్ధదేవ్ ఆశించిన కార్మిక కర్షక కష్టజీవుల రాజ్యం సాధ్యమని, అదే ఆయనకు మనం అర్పించే నివాళిని వెంకట్ అన్నారు.

# ఫార్మా కంపెనీల కోసం మా భూములు లాక్కుంటున్నారు

## అండగా నిలబడండి – మాజీ మంత్రి కేటీఆర్ కు కొడంగల్ బాధితుల వినతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీల కోసం భూములు ఇవ్వాలంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని... ఈ విషయంలో తమకు అండగా నిలవాలని నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల రైతులు ఇవ్వాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తెలంగాణా భవన్లో కలిశారు. దుద్యాల్ మండలంలోని హకీంపేట్, పోలెపల్లి, లకచర్ల గ్రామంలో దాదాపు మూడు వేల ఎకరాల భూమిని రైతుల నుంచి బలవంతంగా తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు కేటీఆర్ కు వివరించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి కేటీఆర్ ను కలిశారు మహిపాల్ ముదిరాజ్ మరియూ ఇతర నాయకులు. ఫార్మా కంపెనీలు వస్తే కాలుష్యం పెరుగుతుందని తమకు ఈ ఫ్యాక్టరీలు వద్దని రైతులు చెబుతున్నప్పటికీ సీఎం అన్న తిరుపతి రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరని తమకు బీఆర్ఎస్ అండగా నిలవాలని కేటీఆర్ ను కోరారు. లక్షల కోట్ల రూపాయల విలువ చేసే భూములను అప్పనంగా ప్రభుత్వం తమ వద్ద నుంచి లాక్కునేందుకు కుట్ర చేస్తుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన తమ



కుటుంబాలకు ఈ భూమినే జీవనాధారం అని... ఈ భూములను గుంజుకుంటే తమ జీవితాలు సర్వనాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పకుండా ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు.

# ఐక్య ఉద్యమాల ద్వారా గిరిజన హక్కులను కాపాడుకుందాం. ... రమావత్ శ్రీరాం నాయక్...

## ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో గర్జించిన గిరిజనులు.... గిరిజనుల సమస్యల పరిష్కారం కృషి చేస్తా జిల్లా కలెక్టర్ ముజ్మిమిల్ ఖాన్ హామీ






హైదరాబాద్ : ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా అన్ని గిరిజన సంఘాలు ఐక్యంగా గిరిజన భవన్ నుంచి ప్రేలియన్ గ్రౌండ్ మయూరి సెంటర్ భారీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో ఆటపాటలతో హక్కుల దినం గా గర్జిస్తూ భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, పాలకులు గిరిజన హక్కుల జోలికి వస్తే తగిన స్థాయిలో మూల్యం చెల్లించుకుంటారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేయాలని, ఐక్య ఉద్యమాల ద్వారానే గిరిజన హక్కులు కాపాడబడతాయని ఆయన తెలిపారు, గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఐక్యంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు, ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఉత్సవాల సందర్భంగా పేలియన్ గ్రౌండ్ విచ్చేసిన జిల్లా కలెక్టర్ ముజ్మిమిల్ ఖాన్ కు గిరిజన సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు, గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హక్కులు కాపాడటానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్,ప్రదర్శన ర్యాలీకి నాయకత్వం వహించారు, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్, బోడ వీరన్న, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు భారత్ కిషన్ నాయక్ జిల్లా అధ్యక్షులు భానోత్ శ్రీకాంత్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ భద్రునాయక్, రాష్ట్ర గిరిజన సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్, ఎరుకల హక్కుల పోరాట నాయకులు, పుట్టబత్తిని బాలస్వామి, గరిక శ్రీనివాసరావు, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు భూక్యా శోభన్ నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్, మూడు గన్యా నాయక్, బాణోత్ బన్సిలాల్, తేజావత్ కృష్ణ కాంత్, అజ్మీరా శోభన్ నాయక్, భూక్యా నాగేశ్వరరావు, బాణోత్ హరిశ్చంద్, సురేష్, రామ్ లాల్, భూక్యా రాంబాబు, గుగులోతు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

తాండూర్ మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ పండుగను ఆదివాసీలు ఘనంగా సందర్భంగా నర్సపూర్ లో కొమురం భీం విగ్రహానికి పులా దండలు వేసి నివాళులర్పించారు. వివిధ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. డప్పు చప్పుళ్లతో డోలు వాయిద్యాలతో చేసిన నృత్యాలు అలరించారు. వారితో కలిసి కాంగ్రెస్, బిఆరెస్ పార్టీ నాయకులు స్టెప్పులు వేశారు. ర్యాలీగా వెళ్లి కిష్టంపేటలో ఆదివాసి జాతి జెండా ఎగురవేసి, తమ సాంస్కృతిక సంప్రదాయాల ప్రకారం ఆదివాసీలు పూజలు చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ.ప్రపంచ ఆదివాసి దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసీ హక్కులకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొలవర్ సేవా



సంఘం మండల అధ్యక్షులు గొల్లిసెట్టి బాపు,ప్రధాన కార్యదర్సులు ఎలిగేటి రమేష్,యాపల సమ్మయ్య, సర్మెడి తలండి తిరుపతి,మాజీ సర్పంచ్ మనికుమార్,మాజీ ఉపసర్పంచ్ పరవత్ రావు, గ్రామ కమిటీ నాయకులు, పటేళ్లు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంట్లో గుట్టలుగా నోట్ల కట్టలు..

ఇంట్లో గుట్టలుగా నోట్ల కట్టలు.. కిలోల కొద్దీ బంగారు నగలు.. ఇక బ్యాంకు అకౌంట్లలో కోట్లలోనే బ్యాంకు బ్యాలెన్సులు.. ఇదంతా ఓ రెవెన్యూ అధికారి అవినీతి భాగోతం. అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు ఈ భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్‌గా ఉన్న దాసరి నరేందర్‌పై వచ్చిన అవినీతి ఆరోపణల మేరకు.. ఆయన నివాసంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అధికారులు నిర్వహించిన ఈ తనిఖీల్లో అధికారులు కళ్లు బైర్లు కమ్మేలా సొత్తు బయటపడింది. భారీగా డబ్బు, బంగారం లభించింది. శుక్రవారం రోజున (ఆగస్టు 09న) ఉదయం 5 గంటల నుంచి సోదాలు చేయగా.. సాయంత్రం వరకు 7 కోట్లకు పైచిలుకు అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. అవినీతి అక్రమాలతో నరేందర్.. భారీగా ఆస్తులు కూడబెట్టాడని పెద్ద ఎత్తున ఆరోపణలు రావటంతో.. నిజామాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు ఆయన నివాసంపై సోదాలు నిర్వహించారు. ఇంటితో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కోటగల్లి, నిర్మల్‌లోని నరేందర్‌కు సంబంధించిన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. నరేందర్ ఇంట్లో.. ఏకంగా 2 కోట్ల 93 లక్షల 81 వేల రూపాయల డబ్బు కట్టలు బయటపడ్డాయి. ఇంట్లో ఉన్న నోట్ల కట్టలు చూసి అవాక్కవటం ఏసీబీ అధికారుల వంతైంది. ఆ నోట్ల కట్టలను లెక్కించేందుకు ప్రత్యేకంగా క్యాష్ కౌంటింగ్ మిషిన్లను తీసుకొచ్చారు. అలాగే.. నరేందర్, అతని భార్య, అతని తల్లి బ్యాంక్ ఖాతాల్లో.. అక్షరాల కోటి 10 లక్షల రూపాయలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇక.. బీరువాల్లో అర కిలో (51 తులాల) బంగారం, 2 కోట్ల విలువైన స్థిరాస్తులకు సంబంధించి 17 డాక్యుమెంట్లు బయటపడ్డాయి. ఇదిలా ఉంటే.. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి. ఆయన బంధువులకు సంబంధించిన ఇళ్లలో దొరికిన సొత్తు వివరాలు తెలియాల్సి ఉంది. మొత్తంగా.. నరేందర్ 50 కోట్లకు పైగానే ఆస్తులు కూడబెట్టాడంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. కాగా.. ప్రస్తుతం



ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టినట్టు తేలటంతో.. కేసు నమోదు చేసిన అధికారులు.. నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిక్కిన మరో అవినీతి చేప.. మంచిర్యాల జిల్లా చెన్నూరు డివిజన్ ఇరిగేషన్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న జాడి చేతన్ అనే ఉద్యోగి శుక్రవారం రోజు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. బాధితుడి నుంచి 5 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మిషన్ కాకతీయ ఫేజ్-4లో చేపట్టిన పనులకు ఎంబీ రికార్డు కోసం బొమ్మ చంద్రశేఖర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ ఏఈని సంప్రదించాడు. అందుకు ఏఈ లంచం డిమాండ్ చేయగా.. కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం రోజున కార్యాలయంలో బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా.. అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న ఏఈపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని, కేసు దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net